ప్రతి అక్షరం ప్రజాహితం
RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com
నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సంపుటి - 02 సంచిక -308 పేజీలు - 08 వెల - 04/- గురువారం 25 సెప్టెంబర్ 2025

# ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణ



**ఉపరాష్ట్రపతి పర్యటన**

**ఘనంగా స్వాగతం పలికిన గవర్నర్, చంద్రబాబు తదితరులు**

**ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న రాధాకృష్ణన్**

**పున్నమి ఘాట్‌లో విజయవాడ ఉత్సవ్‌కు హాజరు**



**విజయవాడ,సెప్టెంబర్24ఆంధ్ర ప్రగతి**
తొలిసారి విజయవాడకు వచ్చిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ విజయవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. బుధవారం ఇంద్రకీలాద్రి ఆలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి ఎండోమెంట్ కమిషనర్ సీహెచ్ రామచంద్ర మోహన్, మంత్రి పార్థసారథి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్చంద్, బోర్ర గాంధీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ- సభ్యులను, మీడియా మిత్రులను కలిసి వైస్ ప్రెసిడెంట్ షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆపై ఇంద్రకీలాద్రి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.
మిగతా 2లో...

# భారీగా మెడికల్ సీట్ల పెంపు

**ఎన్నికల దృష్ట్యా పలు ప్రాజెక్టులకు ఆమోదం**

**రూ.6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులు**

**దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్ల పెంపు**

**బీహార్‌కు కేంద్రం వరాల జల్లు -కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు**

న్యూఢిల్లీ **సెప్టెంబర్24ఆంధ్ర ప్రగతి**
అసెంబ్లీ ఎన్నికల వేళ బిహార్‌పై కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. రాష్ట్రంలో సుమారు రూ. 6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. దీంతో పాటు దేశవ్యాప్తంగా వైద్యవిద్య సీట్ల పెంపునకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. బిహార్‌లో రైల్వేకు సంబంధించి మిగతా 2లో...



# పరువు నష్టం నేరంకాదు..

**మార్పులు అవసరం: సుప్రీంకోర్టు**

**పరువు నష్టం చట్టాన్ని నేరరహితం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్న సుప్రీంకోర్టు**

**'ది వైర్' న్యూస్ పోర్టల్ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు అంగీకారం**

**జేఎన్‌యూ మాజీ ప్రొఫెసర్ వేసిన పరువు నష్టం కేసును సవాల్ చేసిన జర్నలిస్టులు**

**ఇదే అంశంపై రాహుల్ గాంధీ పిటిషన్ కూడా పెండింగ్‌లో ఉందని గుర్తు చేసిన కపిల్ సిబాల్**

**అన్ని పిటిషన్లను కలిపి విచారించనున్నట్లు ప్రకటించిన సుప్రీం ధర్మాసనం**

2లో.



# సువర్ణాధ్యాయం... మెగా డీఎస్సీ!

**విజేతలకు నియామక పత్రాలు అందజేయనున్న ప్రభుత్వం**

**ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, లోకేశ్ చేతులమీదుగా అందజేత**

**సచివాలయం వద్ద ప్రాంగణంలో విస్తృత ఏర్పాట్లు**



**విజయవాడ,సెప్టెంబర్24ఆంధ్ర ప్రగతి**
రాష్ట్రచరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన అతిపెద్ద డిఎస్సీని విజయవంతంగా పూర్తిచేసిన కూటమి ప్రభుత్వం నేడు (25-09-2025) విజేతలకు నియామక పత్రాలు అందించబోతోంది. అమరావతి సచివాలయం సమీపంలో ఏర్పాటుచేసిన ప్రాంగణంలో ఇందుకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ విస్తృత ఏర్పాట్లు చేసిందిమిగతా 2లో...

# టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట

- సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై స్టే విధించిన హైకోర్టు
- తదుపరి విచారణ వచ్చే నెల 15కు వాయిదా



2లో.

# ప్రతి పక్షహోదా కోసం.. హైకోర్టుకు జగన్

- పిటిషన్ విచారణకు స్వీకరించిన ధర్మాసనం
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు
- తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా
- ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం



అమరావతి,**,సెప్టెంబర్24ఆంధ్ర ప్రగతి**
అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా గుర్తించేలా ఆదేశాలు ఇవ్వాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి దాఖలు చేసిన పిటిషన్పై విచారణ చేపట్టిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రతివాదులకు బుధ వారం కీలక ఆదేశాలు జారీ చేసింది.. తదుపరి విచారణ వాయిదా వేసింది..మిగతా 2లో...

# ధ్వజారోహణంతో తిరుమల బ్రహ్మోత్సవాలు ప్రారంభం శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన చంద్రబాబు



2లో.

# ఈనెల 29న స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల?

హైదరాబాద్, **,సెప్టెంబర్24ఆంధ్ర ప్రగతి**
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామపంచాయతీలు మండలాల పరిధిలో రిజర్వేషన్లు ఖరారు ప్రక్రియ చేపట్టారు. మండలలోని ఎంపీటీసీలు సర్పంచుల రిజర్వేషన్లను ఆర్డీఓలు గ్రామాల్లోని వార్డుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు పూర్తి చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాల మేరకు..మిగతా 2లో...



# మోడీ అవినీతి పాలనకు ముగింపు

**రాబోయే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యం**

**నితీశ్‌ను బీజేపీ మానసికంగా రిటైర్‌మెంట్ చేసింది**

**: కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే కీలక వ్యాఖ్యలు**

**సమావేశానికి హాజరైన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి**



పాట్నా **,సెప్టెంబర్24ఆంధ్ర ప్రగతి**
రాబోయే అసెంబ్లీ ఎన్నికలు కేంద్రంలో మోడీ ప్రభుత్వ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్‌ను బీజేపీ నాయకత్వంమిగతా 2లో...

# ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణ

(మొదటి పేజీ తరువాయి)
అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచరం పొందారు. తరువాత అమ్మవారి లడ్డూ ప్రసాదాన్ని, చిత్రపటాన్ని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ఆలయ ఈవో అందజేశారు. తరవాత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి అయ్యాక తొలిసారి విజయవాడ పర్యటనకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణలాంటిది. ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది. విజయవాడ హాట్ సిటీ-.. కూల్ పీపుల్. ఇది అభివృద్ధి చెందిన గొప్ప నగరంగా మారాలి. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా దూసుకెళ్తోంది. ఈ పర్యటనను నా జీవితంలో మరిచిపోలేను. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవి. ప్రజలందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి.. జై ఆంధ్రప్రదేశ్‘ అని ఉపరాష్ట్రపతి అన్నారు. అంతకుముందు విజయవాడ పర్యటన నిమిత్తం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతికి గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు. అనంతరం అక్కడి




నుంచి దుర్గమ్మ సన్నిధికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి బయలుదేరి విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొననున్నారు. మరోవైపు ఉపరాష్ట్రపతి దుర్గమ్మ దర్శనం నేపథ్యంలో ఆలయంలో వీఐపీ, వీవీఐపీ దర్శనాలు నిలుపుదల చేశారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి 6 గంటల వరకు వీఐపీ దర్శనాలు రద్దు చేశారు. వీఐపీలు, వీవీఐపీలు తమకి సహకరించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు.

# భారీగా మెడికల్ సీట్ల పెంపు

(మొదటి పేజీ తరువాయి)
రూ.2192 కోట్లతో భక్తియార్‌పుర్-రాజ్‌గిర్-తిలయ్యా డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక సాహెబ్‌గంజ్-అరెరాజ్-బెతియా మధ్య రూ.3822 కోట్లతో 78.9 కి.మీ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుతో రాజధాని పట్నా-బెతియా మధ్య కనెక్టివిటీ- మెరుగు పడుతుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీటితోపాటు- దేశీయ నౌకా నిర్మాణం, సముద్ర రంగాల పునరుజ్జీవనానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.69,725 కోట్ల ప్యాకేజీకి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేయడంలో భాగంగా కేంద్ర కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. కొత్తగా 5వేల పీజీ సీట్లకు ఆమోదం తెలిపింది. వీటితోపాటు- కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం మూడో ఫేజ్ కింద 2028-29 నాటికి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్లను పెంచాలని నిర్ణయించింది. ఈ పథకం అమలుకు సంబంధించి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పూర్తి మార్గదర్శకాలు జారీ చేయనుంది. దేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్య సీట్లలో భారీ పెంపునకు కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచడానికి, ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడ్ కోసం సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఫలితంగా దేశంలో వైద్య విద్య సామర్థ్యాన్ని గణనీయంగా పెంచేందుకు వీలవుతుంది సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ 3వ దశ కింద ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడేషన్ ద్వారా 5,000 కొత్త పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు-, 5,023 ఎంబీబీఎస్ సీట్లు- పెంచేందుకు ఆమోదం తెలిపింది. తాజా మార్పులతో దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్ సీట్లు- 1,18,190కి, పీజీ సీట్లు- 74,306కి చేరుకుంటాయి. మొత్తం రూ.15,034.50 కోట్ల బడ్జెట్ (2025-26 నుంచి 2028-29 వరకు)తో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారు. ఇందులో కేంద్రం వాటా రూ.10,303.20 కోట్లు- కాగా.. రాష్ట్రాల వాటా రూ.4,731.30 కోట్లు. ఈ విస్తరణ వైద్యులు, స్పెషలిస్టుల సంఖ్యను పెంచి గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మెరుగుపరుస్తుంది. ఇది విద్యార్థులకు మరిన్ని వైద్య వృత్తి అవకాశాలు, ఉద్యోగాలు సృష్టించడంతోపాటు- భారతదేశాన్ని సరసమైన ఆరోగ్య సేవల గ్లోబల్ హబ్‌గా మార్చుతుంది. ఇప్పటికే దేశంలో 808 మెడికల్ కళాశాలలో 1,23,700 ఎంబీబీఎస్ సీట్లు- ఉన్నప్పటికీ, డిమాండ్‌కు తగ్గట్టు సామర్థం పెంచడం అవసరమని ప్రభుత్వం గుర్తించింది. ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ మార్పుల అమలుకు మార్గదర్శకాలు వెంటనే జారీ చేస్తుంది. ఈ నిర్ణయం యూనివర్సల్ హెల్త్ కవరేజ్ లక్ష్యాన్ని సాకారం చేస్తూ, దేశ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని నిపుణులు అంటున్నారు.

# మోడీ అవినీతి పాలనకు ముగింపు

(మొదటి పేజీ తరువాయి)
మానసికంగా రిటైర్‌మెంట్ చేసిందని ఆరోపించారు. దీన్ని అది బాధ్యతగా భావిస్తుందని వ్యాఖ్యానించారు. పాట్నాలో జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) ప్రారంభోపన్యాసంలో ఆయన పలు వ్యాఖ్యలు చేశారు. ఖర్గే అధ్యక్షతన పాట్నాలోని సదాకత్ ఆశ్రమంలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీకి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్య నేతలు హాజరయ్యారు. స్వాతంత్ర్యం తర్వాత బీహార్‌లో సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించడం ఇదే తొలిసారి. అయితే మన ఓటరు జాబితాను అధికారికంగా ట్యాంపింగ్ చేస్తున్న వేళ మన రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతిజ్ఞ చేయాలని ఖర్గే సూచించారు. ఇలాంటి సమయంలో బీహార్‌లో సీడబ్ల్యూసీ సమావేశాన్ని నిర్వహించడం చాలా అవసరమని తెలిపారు. మోడీ ప్రభుత్వం దౌత్యపరంగా విఫలమవడం వల్లే మన దేశం అంతర్జాతీయంగా సమస్యలు ఎదుర్కొంటున్నదని ఖర్గే దుయ్యబట్టారు. ఎవరినైతే ప్రధాని తన స్నేహితులుగా చెబుతున్నారో వారే ఇప్పుడు భారత్‌ను సమస్యల వలయంలోకి నెట్టారని ఆరోపించారు. సరిగ్గా 85ఏండ్ల కింద రామ్‌గఢ్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో మొదటి రాజ్యాంగ ప్రతిపాదనను ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేసుకున్నారు. మహాత్మా గాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సహా పలువురు కలిసి దేశ పౌరులకు ”ఒక వ్యక్తి, ఒక ఓటు” హక్కును కల్పించారని ఆయన పేర్కొన్నారు.
ప్రజాస్వామ్యానికి పునాది నిష్పాక్షికమైన, పారదర్శకమైన ఎన్నికలు అని ఖర్గే అన్నారు. కానీ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకత గురించి నేడు తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి బదులుగా, ఈసీ అఫిడవిట్లను డిమాండ్ చేస్తోందని తెలిపారు. లక్షలాది మంది ప్రజల ఓట్లను తొలగించడానికి దేశవ్యాప్తంగా కుట్ర జరుగుతోందని, బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్))ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్‌ను ప్రస్తావిస్తూ ఆయన ఆరోపించారు. ఓటు దొంగతనం అంటే దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, అత్యంత వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, బలహీనులు, పేదలకు చెందిన రేషన్లు, పెన్షన్లు, మందులు, పిల్లల స్కాలర్‌షిప్‌లు, పరీక్ష ఫీజులను దొంగిలించడమేనని ఖర్గే విమర్శించారు. ‘ఓటర్ అధికార్ యాత్ర’ బీహార్ ప్రజలలో అవగాహన పెంచిందని చెప్పారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బహిరంగంగా మద్దతుగా నిలిచారని ఆయన అన్నారు.

# సువర్ణాధ్యాయం...మెగా డీఎస్సీ!

(మొదటి పేజీ తరువాయి)
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేశ్ చేతులమీదుగా డిఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గత ఏడాది బాధ్యతలు చేపట్టిన వెంటనే 13-6-2024న మెగా డిఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేశారు. ఆ తర్వాత అన్ని అవాంతరాలను అధిగమించి రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేశ్ మెగా డిఎస్సీ క్రతువును విజయవంతంగా ముందుకు నడిపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు ఒకసారి చరిత్రను పరిశీలిస్తే డిఎస్సీల ఛాంపియన్ చంద్రబాబునాయుడేనని స్పష్టమవుతోంది. 1994 నుంచి 2025 వరకు గత 31సంవత్సరాల్లో 14 డిఎస్సీలను ప్రకటించడం ద్వారా 1,96,619 టీచర్ పోస్టులను భర్తీచేసిన ఘనత తెలుగుదేశం, కూటమి ప్రభుత్వాలకే దక్కుతుంది.
అయిదేళ్ల పాలనలో ఒక్క టీచర్ పోస్టును భర్తీచేయని వైసీపీ పెద్దలు కూటమి ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సీని అడ్డుకునేందుకు చేయని ప్రయత్నం లేదు. దీనిపై మొత్తం 106 కేసులు దాఖలు చేశారు. అయితే మొదటి నుంచి ఈ విషయంలో చిత్తశుద్ధితో ఉన్న మంత్రి లోకేశ్ అధికారులకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తూ విజయవంతంగా నియామక ప్రక్రియ పూర్తయ్యేలా చేశారు. మెగా డిఎస్సీ నోటిఫికేషన్ (20-4-2025) విడుదల చేశాక కేవలం 150 రోజుల వ్యవధిలో నియామక ప్రక్రియను పూర్తిచేసి రికార్డు సృష్టించారు. మొత్తం 16,347 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా, ఎంపికైన 15,941 మందికి గురువారం నియామక పత్రాలు అందజేయనున్నారు. మంత్రి నారా లోకేశ్ ప్రత్యక్ష పర్యవేక్షణలో మెగా డిఎస్సీ ప్రక్రియలో ఎక్కడా ఎటువంటి విమర్శలకు తావులేకుండా అత్యంత పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా 5.3లక్షలమంది అభ్యర్థులు మెగా డిఎస్సీ పరీక్షకు హాజరయ్యారు. పూర్తి పారదర్శకంగా డిఎస్సీ పరీక్షలను నిర్వహించిన ప్రభుత్వం ఆ తర్వాత కీ, మెరిట్ జాబితాను ఆన్‌లైన్‌లో ప్రచురించారు. అన్నిస్థాయిలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటుచేసి సమర్థవంతంగా ఫిర్యాదులను పరిష్కరించారు. ఎస్సీ వర్గీకరణతోపాటు తొలిసారిగా 3 శాతం క్రీడాకోటాను కూడా అమలుచేశారు. క్రీడా కోటా ద్వారా 372 మంది క్రీడాకారులకు టీచర్ ఉద్యోగాలు లభించాయి.
మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికోద్యోగులు, క్రీడా కోటా సహా అన్ని కేటగిరిల్లో వర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్లను అమలుచేశారు. ఇకపై ప్రతిఏటా డిఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులను భర్తీచేస్తామని మంత్రి నారా లోకేష్ ఇదివరకే ప్రకటించారు. ప్రస్తుతం డిఎస్సీలో మిగిలిపోయిన 406 పోస్టులతోపాటు కొత్తగా ఖాళీ అయ్యే పోస్టులతో వచ్చే ఏడాది మరో డిఎస్సీ ప్రకటించనున్నారు. ప్రస్తుత మెగా డిఎస్సీలో అత్యధికంగా రాయలసీమలోని కర్నూలు జిల్లాలో 2590 టీచర్ పోస్టులను భర్తీచేయనున్నారు. మెగా డిఎస్సీ -2025లో ఎంపికైన 15,941 మంది అభ్యర్థుల్లో 7,955 మంది (49.9%) మహిళలు కాగా, 7,986 మంది (50.1%) పురుషులు ఉన్నారు. పురుషులతో సమానంగా దాదాపు 50 శాతం మంది ఎంపిక కావడం ఈ డిఎస్సీలో మరో విశేషం.
సచివాలయం సమీపంలోని ప్రాంగణంలో మెగా డిఎస్సీ కార్యక్రమాన్ని పండుగవాతావరణంలో నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. సబ్జెక్టుల వారీగా రాష్ట్రస్థాయిలో టాపర్లుగా నిలచిన 16మంది, ఆరుగురు స్ఫూర్తిదాయక విజేతలకు కలసి 22 మందికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేశ్ చేతులమీదుగా నియామక పత్రాలు అందజేస్తారు. మిగిలిన వారికి ప్రాంగణంలోనే అధికారులు నియామక పత్రాలు ఇచ్చేవిధంగా ఏర్పాట్లు చేశారు.

## ప్రతి పక్షహోదా కోసం..హైకోర్టుకు జగన్

(మొదటి పేజీ తరువాయి)
ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి పయ్యావుల కేశవ్, అసెంబ్లీ కార్యదర్శి, శాసన వ్యవహా రాల కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్ పై తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది..

**విపక్ష హోదాకు స్పీకర్ నిరాకరణ..**

కాగా, అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా గుర్తించేలా ఆదేశాలు ఇవ్వాలని ఏపీ హైకోర్టులో జగన్ పిటిషన్ దాఖలు చేశారు. తనను ప్రతిపక్ష నేతగా గుర్తించేందుకు నిరాకరిస్తూ ఈ ఏడాది ఫిబ్రవరి 5వ తేదీన స్పీకర్ రూలింగ్ చట్టవిరుద్ధమైందిగా ప్రక టించాలని కోరారు.. ఈ రూలింగ్ రద్దు చేయాలని పిటిషన్లోవిజ్ఞప్తి చేశారు.. ఈ రూలింగ్ ఏపీ పేమెంట్ ఆఫ్ సాలరీస్ అండ్ పెన్షన్ అండ్ రిమూవల్ ఆఫ్ డిస్ క్వాలిఫికేషన్ చట్టం లో సెక్షన్ 12బీ కి విరుద్ధమని ప్రకటించాలని పిటిషన్లో పేర్కొన్నారు. అసెంబ్లీ వ్యవహారాల కార్యదర్శి, అసెంబ్లీ స్పీకర్ కార్యదర్శికి తనను ప్రతిపక్ష నేతగా హోదా కల్పించేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించింది.

# పరువు నష్టం నేరంకాదు..

## మార్పులు అవసరం: సుప్రీంకోర్టు

పరువు నష్టం చట్టాన్ని నేరరహితంగా మార్చాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రముఖ న్యూస్ పోర్టల్ ‘ది వైర్’ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సందర్భంగా ధర్మాసనం ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.
‘ది వైర్’ న్యూస్ పోర్టల్‌లో ప్రచురితమైన కొన్ని కథనాలు తన ప్రతిష్ఠకు భంగం కలిగించాయని ఆరోపిస్తూ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) మాజీ ప్రొఫెసర్ అమితా సింగ్ క్రిమినల్ పరువు నష్టం కేసు దాఖలు చేశారు. ఈ కేసులో ‘ఫౌండేషన్ ఫర్ ఇండిపెండెంట్ జర్నలిజం’ (ది వైర్ మాతృసంస్థ), దాని ఎడిటర్ అజోయ్ ఆశీర్వాద్‌లకు జారీ అయిన నోటీసులను రద్దు చేయాలని కోరుతూ వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా, పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. క్రిమినల్ పరువు నష్టం చట్టానికి సంబంధించిన ఇదే అంశంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో పాటు ఇతరులు దాఖలు చేసిన పిటిషన్లు కూడా సర్వోన్నత న్యాయస్థానంలో ఇప్పటికే పెండింగ్‌లో ఉన్నాయని ఆయన ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఆయన వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ఈ తాజా పిటిషన్‌ను కూడా పాత పిటిషన్లతో కలిపి విచారిస్తామని స్పష్టం చేసింది.

# టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట

- సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై స్టే విధించిన హైకోర్టు
- తదుపరి విచారణ వచ్చే నెల 15కు వాయిదా

**హైదరాబాద్,సెప్టెంబర్24ఆంధ్ర ప్రగతి**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కు హైకోర్టులో ఊరట లభించింది. గ్రూప్ 1 వివాదంపై హైకోర్టు డివిజనల్ బెంచ్ సంచలన తీర్పు వెలువరించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు తదుపరి విచారణను వచ్చే నెల 15కు వాయిదా వేసింది. గ్రూప్ 1 పరీక్షపై అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్ విచారించిన హైకోర్టు సింగిల్ బెంచ్ విచారించింది. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. దీనిపై టీజీపీఎస్సీ హైకోర్టులో అప్పీల్ చేయగా డివిజనల్ బెంచ్ ఈ రోజు విచారించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## ఈనెల 29న స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల?

(మొదటి పేజీ తరువాయి)
సంబంధిత అధికారులతో కలెక్టర్లు సమావేశమయ్యారు.
స్థానిక సంస్థల ఎన్నికలను రెండు లేదా మూడు దశల్లో నిర్వహించాలని జిల్లాల కలెక్టర్ల నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు అందాయి. ఒకే దశలో ఎన్నికలు నిర్వహించాలంటే పోలీసు, పోలింగ్ సిబ్బంది ఎక్కువ సంఖ్యలో అవసరం అవుతారని, అంత మొత్తం లో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు తమ వద్ద లేరని కలెక్టర్లు ఎన్నికల సంఘానికి నివేదించారు. తమ వద్ద ఉన్న సిబ్బంది ఆధారంగా రెండు, మూడు విడతల్లో పోలింగ్?నిర్వహించాలని కోరారు. రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని చిన్న జిల్లాలకు సంబంధించిన కలెక్టర్లు ప్రతిపాదనలు పంపగా.. సమస్యాత్మక గ్రామాలు, మండలాలు ఉన్న జిల్లాల కలెక్టర్లు మాత్రం మూడు విడతల్లో ఎలక్షన్స్ నిర్వహించాలని నివేదించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఏ నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తి కరంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం జరిగిన రిజర్వేషన్ల ప్రక్రియను అధికారులు గోప్యంగా ఉంచారు. బీసీ రిజర్వేషన్ను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం జీవో జారీచేసిన అనంతరమే రిజర్వేషన్లు ప్రక్రియకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ, బుధ, లేక గురువారం విడుదల చేయనుంది.
మరోసారి ప్రభుత్వంతో సంప్రదించి ఎన్ని విడుతల్లో ఎన్నికలు నిర్వహించాలనే దానిపై నిర్ణయం తీసుకొనున్నారు. అన్ని అనుకున్నట్లు జరిగితే ఈ నెల 29న షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తుంది, అక్టోబర్ రెండో వారంలో ఫస్ట్ విడత నోటిఫికేషన్ ఇవ్వాలని సూచించింది, నవంబర్ 10 కల్లా సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది.

### ధ్వజారోహణంతో తిరుమల బ్రహ్మోత్సవాలు ప్రారంభం

# శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన చంద్రబాబు





**తిరుమల,సెప్టెంబర్24ఆంధ్ర ప్రగతి** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టం ధ్వజారోహణం వైభవంగా జరిగింది. బుధవారం సాయంత్రం మీనలగ్నంలో ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ నిర్వహించిన ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. రాత్రి తొమ్మిది గంటలకు నిర్వహించే పెద్దశేష వాహన సేవతో బ్రహ్మోత్సవాల వాహన సేవలు ప్రారంభమయ్యాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏర్పాటు చేసిన తొలి ధర్మకర్తల మండలి హయంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు తితిదే సిద్ధమైంది. ఉత్సవాలను పురస్కరించుకుని సీఎం చంద్రబాబు దంపతులు ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు- వస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ బుధవారం సాయంత్రం తిరుమల చేరుకున్నారు. ఈ సందర్భంగా గాయత్రి అతిథి గృహం వద్ద చంద్రబాబు, లోకేశ్‌కు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ స్వాగతం పలికారు. ఈరోజు రాత్రికి తిరుమలలోనే బస చేయనున్న చంద్రబాబు.. 25న ఉదయం 9.10కి వెంకటాద్రి నిలయానికి చేరుకుని ఏఐ ఇంటిగ్రే-టె-డ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ తదితరాలను ప్రారంభిస్తారు. 9.50 గంటలకు తిరుమల నుంచి బయలుదేరి తిరుపతి చేరుకుంటారు. అనంతరం 10.40కి తిరుగు ప్రయాణమవుతారు.

# ఎరువులను పారదర్శకంగా సరఫరా చేయండి.

## ఈ నెలాఖరులోపు ఖరీఫ్ పంటల నమోదు పూర్తి చేయండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 24:**
జిల్లాలో ప్యాక్స్ ద్వారా రైతులకు రసాయనిక ఎరువులు నేరుగా సరఫరా చేస్తామని లిఖితపూర్వక హామీ ఇచ్చిన ప్యాక్స్‌లకే అనుమతులు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టంచేశారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్డీఓలు, తహసిల్దారులు, వ్యవసాయ అధికారులు, సంబంధిత శాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎరువుల సరఫరా, ఈ-పంట రికార్డింగ్, రైతుల రిజిస్ట్రేషన్, కౌలు రైతులకు సిసిఆర్సి కార్డుల జారీ, ప్రాజెక్టులకు భూముల కేటాయింపు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్ తదితర అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ యూరియా ఎరువుల పంపిణీ సక్రమంగా జరగకపోవడంపై పత్రికల్లో ప్రతికూల వార్తలు వస్తున్న నేపథ్యంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లకు తగిన శిక్షణ ఇచ్చి రైతులకు సరైన రీతిలో ఎరువులు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.




జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 8 లక్షల 83 వేల ల్యాండ్ పార్సల్స్‌లో 2,90,000 పార్సల్స్ (33%) మాత్రమే నమోదయ్యాయని తెలిపారు. అదే విధంగా ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 5 లక్షల 41 వేల ఎకరాల్లో పంటలు సాగు చేయగా, ఇప్పటివరకు 3 లక్షల 86 వేల ఎకరాలు (71%) మాత్రమే నమోదు చేసారన్నారు. ఈనెలాఖరులోపు ఖరీఫ్ పంటల బుకింగ్ పూర్తిచేయాలని అన్ని మండలాల వ్యవసాయ సిబ్బందికి కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే ఇప్పటికే నమోదు చేసిన పంటల రికార్డులను వెంటనే వ్యవసాయ అధికారులు పరిశీలించి ధృవీకరించవలసిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఈ పంట సూపర్ చెక్ రికార్డులను కూడా అధికారులు ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ముఖ్యంగా చాగలమర్రి, బనగానపల్లి, రుద్రవరం, గడివేముల మండలాల్లో అధిక మొత్తం పెండింగ్‌లో ఉన్న నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు. ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ విషయంలో ఇంకా 4,500 మంది రైతులు నమోదు కావాల్సి ఉందని, ప్రతి రైతు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయ విధానంపై డోన్, నందికొట్కూరు, ఆత్మకూరు డివిజన్లలో వర్క్‌షాప్‌లు పూర్తయ్యాయని, మిగిలిన డివిజన్లలో కూడా తక్షణమే పూర్తి చేయాలని అగ్రికల్చర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 30 వేల మంది కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు మంజూరులో ఇప్పటివరకు 15,593 మందికి పంపిణీ పూర్తయిందని, మిగిలిన కార్డులను కూడా తక్షణమే రైతులకందించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలు, తహసిల్దార్లను ఆదేశించారు. అలాగే జిల్లాలోని వివిధ ప్రాజెక్టులకు భూముల కేటాయింపుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించండి.

## -జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 24:**
స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ తమ ఛాంబర్ లో ఓటర్ల జాబితా రూపకల్పనపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ



ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ మాట్లాడుతూ... స్వచ్ఛమైన తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన ఓటర్లు, మార్పులు, చేర్పులు, బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలియజేయాలని డిఆర్ఓ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పోలింగ్ బూతులలో మౌలిక వసతుల సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, వైయస్సార్సీపి, కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఏవో శుభాకర్, ఎన్నికల విభాగపు డిప్యూటీ తాసిల్దార్ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వైద్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ జిల్లా వైద్యశాఖ అధికారి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా సెప్టెంబర్ 23:**
నంద్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా ఆర్ వెంకటరమణ గడివేముల మరియు తలముడిపి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను ఆకస్మికముగా తనిఖీ చేయడమైనది. వైద్యాధికారులు మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది సమయ పాలన తప్పని సరిగా పాటించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. ఈ తనిఖీ లో భాగముగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లోని ఓ పి విభాగాన్ని మరియు అక్కడ వున్నటువంటి రోగులకు,వారికి అందె సేవలు మరియు చికిత్సలు,మందులు, వారి పట్ల వైద్యాధికారి మరియు వైద్య ఆరోగ్యసిబ్బంది ఎలా వ్యవహరిస్తున్నారు మరియు ఓ పి విభాగములోని రికార్డులను మరియు రిపోర్టులను తనిఖీ చేయడమైనది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రములలో జాతీయ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ కార్యక్రమాల ఐ ఈ సి మెటీరియల్ ప్రదర్శన ను అవగాహన కొరకు ప్రజలకు మరియు రోగులకు అందుబాటులో ఉండే విధముగా ప్రదర్శించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. కాన్పు వార్డును పరిశీలించి కాన్పు కొరకు వచ్చే ప్రతి గర్భిణీ స్త్రీ ని వీలైనంత వరకు నార్మల్ కాన్పు అయ్యే విధముగా



జాగ్రత్త వహించవలేనని మరియు మాతాశిశు సంరక్షణ చర్యలు తీసుకోవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. బాలింత స్త్రీ కి మరియు పుట్టిన బిడ్డకు అవసరమైన సంరక్షణ చర్యలు చేపట్టవలేనని మరియు వారికి జె ఎస్ వై, జే ఎస్ ఎస్ కె కార్యక్రమాల క్రింద రావలసిన రాయితీలు సరైన సమయములో అందించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. మందుల గది ని తనిఖీ చేసి అందులో రికార్డులను పరిశీలించడం జరిగినది మరియు ల్యాబ్ ను, వ్యాధినిరోధక టీకాల గదిని తనిఖీ చేయడమైనది. మరియు ఎన్సిడి%-% సి డి సర్వే కార్యక్రమాన్ని తనిఖీ చేసి మరియు సర్వే నిర్వహించడం లో నిర్లక్ష్యం వహించినచో కఠినమైన



చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. మరియు ఎయిడ్స్, లెప్రసి కార్యక్రమము పట్ల ప్రజలకు అవగాహన కలిగించవలేనని మీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో లెప్రసి కేసులు తగ్గించవలేనని వైద్యాధికారులకు,సచివాలయ ఆరోగ్య కార్యకర్తలకు మరియు ఆశా కార్యకర్తలకు ఆదేశాలు జారీచేయడమైనది. మరియు స్కూల్ లో వున్నటువంటి విద్యార్థులకు రెగ్యులర్ గా స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించవలేనని మరియు ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించవలేనని లేనిచో కఠినమైనచర్యలు తీసుకోవడం జరుగుతుందని వైద్యాధికారులకు,సచివాలయ ఆరోగ్య కార్యకర్తలకు మరియు ఆశా కార్యకర్తలకు ఆదేశాలు జారీచేయడమైనది.

# ఏపీఎస్పీసీఎల్ కు భూమి కేటాయింపుపై ప్రతిపాదనలు వెంటనే పంపండి.

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 24:**
ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి లీజ్ ప్రాతిపదికన భూముల కేటాయింపుకు సంబంధించిన ప్రతిపాదనలను ఆలస్యం చేయకుండా వెంటనే పంపించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా అధికారులకు సూచించారు. బుధవారం విజయవాడలోని సీసీఎల్ఏ




కార్యాలయం నుంచి సీసీఎల్ఏ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సంబంధిత జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో భూ కేటాయింపుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డీఆర్ఓ రామునాయక్, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ నరసింహారావు తదితర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు సోలార్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం గతంలో భూమి కేటాయింపు ప్రతిపాదనను సమర్పించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో నంద్యాల జిల్లాలోని గడివేముల మండలం, గని గ్రామ పరిధిలో లభ్యమయ్యే ప్రభుత్వ భూమిని పరిశీలించాం. సుమారు 604.99 ఎకరాల భూమిని లీజ్ బేసిస్‌పై కేటాయించేందుకు ప్రతిపాదన సిద్ధం చేసి, వెంటనే సీసీఎల్ఏ కార్యాలయానికి పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే భూమి కేటాయింపులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా సర్వే నంబర్ల వారీగా హద్దులను స్పష్టంగా గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆక్రమణలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు.

# గిరిజనుల ఐక్యతతోనే సమానత్వ సాధన.

## 28న ఒంగోలులో గిరిజన ప్రజా చైతన్య యాత్ర.

## రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ గిరిజనులకు పిలుపు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 24:**
గిరిజనుల ఐక్యతతోనే సమానత్వం సాధ్యమవుతోందని, గిరిజన ప్రజా చైతన్య యాత్ర ఈనెల సెప్టెంబర్ 28వ తేదీన ఆదివారం ఒంగోలు జిల్లాలో గిరిజన భవన్ నందు అన్ని గిరిజన సంఘాల నాయకులతో కలిసి జిపిఎస్ జిపిఎస్ సంగం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ తెలిపారు. బుధవారం నంద్యాల పట్టణంలోని స్థానిక జిపిఎస్ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం ద్వారా మాట్లాడారు. 28న ఆదివారం ఉదయం 10 గంటలకు ఒంగోలు పట్టణంలో గిరిజన భవన్ నందు జిపిఎస్ జిల్లా అధ్యక్షుడు సైదా నాయక్ ఆధ్వర్యంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రతి ఒక్క గిరిజన సంఘ నాయకులు మేధావులు, టీచర్లు కర్షకులు ఉద్యమకారులు పాల్గొని చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎంతోమంది మేధావులు గిరిజన సంఘ నేతలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ యాత్ర మొదలుపెట్టి మూడు జిల్లాలు పూర్తిచేసుకుని నాలుగో జిల్లాలో రౌండ్ టేబుల్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచిన గిరిజన బ్రతుకులు ఏమాత్రం మారలేదని, మన దేశ సంస్కృతిని నాగరికతను నేటికీ కాపాడుకుంటూ ఆ మహోన్నత



సాంప్రదాయాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి సాటుతున్న ఏకైకజాతి గిరిజన జాతి అని అన్నారు. గిరిజన హక్కులను కాపాడుకునేందుకు మన జాతి పెంపొందించేందుకు అందరం ఏకమై సంకటితం కావడానికి మేధావులతో అభిప్రాయ సేకరణ భవిష్యత్ కార్యాచరణ కొరకై ఈ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఎలాంటి పార్టీతో సంబంధం లేకుండా, సంఘాలకు అతీతంగా అందరు పాల్గొని గిరిజన హక్కులను కాపాడుకొని భవిష్యత్తు తరానికి భావితరాలకు ఉపయోగపడేలా ఉద్యమించాలని కోరారు.

## నంద్యాల మున్సిపాలిటీలో..

# ప్రజాధనం దుర్వినియోగం..!

### కుర్చీలు విరగకపోయినా పక్కన పడేశారు..! ..విరిగిపోలేదు,చిరిగిపోలేదు కానీ పక్కన పడేశారు.

### ...అధికారులు నచ్చినవిధంగా కొత్త కుర్చీలకు షోకులు.

### ...మైనర్ రిపేర్లు చేసి ఉపయోగించవచ్చు కదా. ప్రజాధనం వృధా చేయడమంటే ఇదేనేమో..!







**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 24:**
ప్రజల సొమ్ము వృధా చేయడమంటే ఒక్క మున్సిపల్ అధికారులకే దక్కుతుంది. అధికారులు మారినప్పుడల్లా కుర్చీలు మారుస్తూ ఉండడం ఆనవాయితీగా మారింది. సొంత డబ్బు అయితే కదా తెలిసివచ్చేది,మనదేం పోయేది ప్రజల డబ్బే కదా అని షోకులకు తక్కువేం కాదని నిరూపించారు. ఏ అధికారి హయంలో జరిగింది ఏమో తెలియదు కానీ కాసింత మైనర్ రిపేర్లు ఉన్నాయో ఏమో తెలియదు కానీ,పాతవి వద్దు కొత్తవి కావాలి అన్న చందంగా ఉపయోగంలో ఉన్న కుర్చీలను బయటపడేసి కొత్తవి కొనుగోలు చేసి




షోకులు పడుతున్నారు. వివరాల్లోకి వెళితే నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో ఏ అధికారి వచ్చినా వారికి నచ్చిన విధంగా వారి కార్యాలయాలు, కుర్చీలు మార్చుకోవడం ఆనవాయితీగా మారింది. కుర్చీలు బాగా ఉన్నా,బాగా లేవని చెపుతూ కొత్త కుర్చీలు ఏర్పాటు చేసుకుంటూ ప్రజల ధనాన్ని వృధా చేస్తున్నారు. ఇటీవల ఒక అధికారి రావడంతో ఆఘమేఘాల మీద కార్యాలయాన్ని మున్సిపల్ చైర్మెన్ కంటే ముందే కార్యాలయం రూపురేఖలు మార్చివేశారు. ఎందరో అధికారులు పనిచేసినా వారు ఇలా చేసివుండలేదు. ఆ అధికారి వచ్చిన తర్వాత బాగా ఉన్నా కుర్చీలను పక్కన పడేసి కొత్తవి తెప్పించిన ఘనత ఆయనకే దక్కుతుంది. ప్రస్తుతం బయట పడేసిన కుర్చీలను దగ్గరికి వెళ్ళి పరిశీలిస్తే కొన్నిటికి కుర్చీ పైన ఉన్న బట్టలు పాడైపోయినట్టు తెలుస్తోంది. సచివాలయంలో,మున్సిపల్ కార్యాలయంలో ప్రజలకు ఉపయోగపడతాయని తెలిసినా బయట పడేయడం విశేషం. ప్రజల డబ్బే కదా మనది ఏమిపోతుంది అనే విధంగా కుర్చీలను బయటపడేశారు. అధికారులు ఇప్పటికైనా వాటికి మరమత్తులు ఉంటే చేయించి అవసరమైన ప్రదేశాల్లో వాడవచ్చని మేధావులు పేర్కొంటున్నారు.

# నంద్యాల యువకుడి ప్రతిభతో "మిస్టర్ ఆంధ్రా" బాడీబిల్డింగ్ బంగారు పతకం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 24:** నంద్యాల పట్టణానికి చెందిన యువకుడు పి.శివకుమార్ "మిస్టర్ ఆంధ్రా" బాడీబిల్డింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించాడు. భీమవరం లో సెప్టెంబర్ 21న న్యూ ఆంధ్రా బాడీబిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో ఆయన మెన్స్ ఫిజిక్ కేటగిరీలో ప్రథమ స్థానంలో నిలిచాడు. శివకుమార్ వృత్తి రీత్యా స్టీల్ సామాన్ల వ్యాపారం చేస్తూ కష్టజీవిగా జీవనం సాగిస్తున్నాడు. చిన్ననాటి నుంచే బాడీ బిల్డింగ్ పట్ల ఆకర్షితుడైన ఆయన, ఫరూక్‌నగర్‌లోని న్యూ బాడీ లైన్ జిమ్లో క్రమబద్ధమైన శిక్షణ తీసుకున్నాడు. కోచ్ షేక్ ఖాజా మొహిద్దీన్ సలహాలను కచ్చితంగా పాటిస్తూ కఠిన శ్రమతో శరీర దారుఢ్యం పెంపొందించుకున్నాడు. శ్రమ, పట్టుదల



ఫలితంగా రాష్ట్రస్థాయి వేదికపై నిలిచి బంగారు పతకం గెలుచుకోవడంలో ఆయన విజయవంతమయ్యాడు. శివకుమార్ విజయంపై నంద్యాలలోని న్యూ బాడీ లైన్ జిమ్ నిర్వాహకులు, కోచ్ ఖాజా మొహిద్దిన్ ప్రత్యేకంగా అభినందించారు. పేదరికంలో పుట్టి, కష్టంతో, క్రమశిక్షణతో ముందుకు సాగితే ఉన్నత ఫలితాలు సాధించగలమని శివకుమార్ నిరూపించాడని వారు ప్రశంసించారు.

# చిత్రలేఖనం కళాకారులను ఆదరించాలి :బిసి రాజారెడ్డి

**లైవ్ పెయింటింగ్ లో లావణ్య అద్భుత ప్రతిభ. అభినందించి పారితోషికం అందించిన బిసి రాజారెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె సెప్టెంబర్ 24:** చిత్రలేఖనం కళాకారులను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం భువనగిరికి చెందిన నామోజు లావణ్య లైవ్ పెయింటింగ్ లో అద్భుత ప్రతిభ కనబరుస్తోంది. లావణ్య తండ్రి ఆర్టిస్టుగా జీవనం సాగించేవారు. తండ్రిని స్ఫూర్తిగా తీసుకున్న లావణ్య చిన్ననాటి నుండి చిత్రలేఖనంపై ఎంతో ఆసక్తితో అద్భుతమైన చిత్రాలు గీస్తూ వచ్చింది. మన సంస్కృతి సాంప్రదాయాలను, పుణ్యక్షేత్రాలలోని ఆధ్యాత్మికతను , ప్రకృతి లోని అందాలను చిత్ర రూపంలో తెలియజేయాలనే సంకల్పంతో పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ లైవ్ పెయింటింగ్ వేస్తూ అందరిని ఆకట్టుకుంటుంది. అందులో భాగంగా బనగానపల్లె మండలం లోని ప్రముఖశైవ క్షేత్రమైన యాగంటికి వచ్చిన లావణ్య క్షేత్ర పరిధిలో సహజ సిద్ధంగా ఏర్పడిన ఎర్రమల కొండలు, ఆలయ గోపురం, కోనేరు, ఉమామహేశ్వర స్వామి వార్ల మూలవిరాట్, బసవేశ్వర స్వామి వారు ఒకే చిత్రంలో కనిపించేలా కేవలం నాలుగు గంటల్లో లైవ్ పెయింటింగ్ వేసి అందరిని అబ్బురపరిచింది. లావణ్య లోని అద్భుత ప్రతిభను గుర్తించిన బిసి రాజారెడ్డి ఆమెను ప్రత్యేకంగా సన్మానించి, పారితోషికం అందించి అభినందించారు. ఇలాంటి కళాకారులు సమాజానికి ఎంతో అవసరమన్నారు. మన కళలు,సంస్కృతి సంప్రదాయాలు, సాంప్రదాయాలు అంతరించిపోతున్న తరుణంలో చిత్ర రూపంలో మన కనులకు కట్టినట్టు చూపించే ప్రతిభ ఒక కళాకారులలోనే దాగి ఉంటుందన్నారు. లావణ్య పలు పర్యాటక ప్రాంతాలతో పాటు పుణ్యక్షేత్రాలలో పర్యటించి ఇప్పటివరకు 100కు పైగా లైవ్ పెయింటింగ్ వేయడం అభినందించదగ్గ విషయమన్నారు. పురాతన కట్టడాలు, సహజసిద్ధంగా



ఏర్పడిన కొండలపై జంతువులు, వివిధ కళాకృతుల రూపాలను సృష్టించే అద్భుత ప్రతిభ లావణ్య లో దాగి ఉందన్నారు. లావణ్య భవిష్యత్తులో మరెన్నో అద్భుతమైన లైవ్ పెయింటింగ్స్ వేయాలని ఆకాంక్షించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళాకారులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందిస్తూ ఆర్థికంగా చేయూతనివాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# పబ్బతి చిన్మయి ఫెన్సింగ్ లో ఒలింపిక్ పతకం సాధిస్తుంది





**- నంద్యాల రెడీమేడ్ అసోసియేషన్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 24:** ఫెన్సింగ్ క్రీడలో అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటిన క్రీడాకారిని పబ్బతి చిన్మయి శ్రేయ ఒలంపిక్ పతకం సాధించి నంద్యాల కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటుతుందని నంద్యాల రెడీమేడ్ అసోసియేషన్ అధ్యక్షులు గద్వాల నరసింహారాజు, సుదర్శన్ రెడ్డి సభ్యులు ఆకాంక్షించారు. బుధవారం ఆర్యవైశ్య నాయకులు ప్రముఖ బిల్డర్ పబ్బతి వేణుగోపాల్ స్వగృహానికి విచ్చేశారు. ఫెన్సింగ్ క్రీడలో రాయలసీమ స్థాయిలో మొదటిసారి ఏషియన్ గేమ్స్ లో సత్తా చాటిన పబ్బతి చిన్మయి శ్రేయకు మెమెంటోను ప్రధానం చేసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారిని పబ్బతి చిన్మయికి ఫెన్సింగ్ క్రీడలో ఎంతో బంగారు భవిష్యత్తు ఉందన్నారు. పబ్బతి చిన్మయి కోసం తల్లిదండ్రులు అడ్వకేట్ అపర్ణ పబ్బతి వేణుగోపాలు దంపతులు ఎంతో తమ విలువైన సమయాన్ని చిన్మయి ఫెన్సింగ్ క్రీడ కోసం కేటాయించి బాటలు వేయడం అభినందనీయమన్నారు.

# దసరా ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న ఎన్ఎండి ఫిరోజ్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 24:**నంద్యాల పట్టణంలోని ఎన్జిఓఎస్ కాలనీ అంజన నగర్ లో యూత్ సభ్యులు నాగేంద్ర ఏర్పాటుచేసిన అమ్మవారిని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఈరోజు దర్శించుకోని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. అన్నపూర్ణాదేవిగా అమ్మవారిని భక్తులు అలంకరించడం జరిగిందని. అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరి పైన ఉండాలని నంద్యాల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అమ్మవారి భక్తులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎన్ఎండి ఫిరోజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన గురు రాజా ప్రీమియర్ క్రికెట్ లీగ్ పోటీలు



గురు రాజా ప్రీమియర్ లీగ్ క్రికెట్ ట్రోఫీ అందుకుంటున్న వారియర్స్ జట్టు. ట్రోఫీ అందజేస్తున్న డాక్టర్ రవి కృష్ణ, మౌలాలి రెడ్డి

**విజేతగా నిలిచిన వారియర్స్ జట్టు,రన్నర్స్ కప్ అందుకున్న లెజెండ్స్ జట్టు.**

**బహుమతి ప్రదానం చేసిన డాక్టర్ రవి కృష్ణ, మౌలాలి రెడ్డి.**

**ఉపాధ్యాయుల లో ఉత్సాహం నింపడానికి పోటీల నిర్వహణ: షావలి రెడ్డి.**



ఫైనల్ మ్యాచ్ లో బ్యాటింగ్ చేస్తున్న లెజెండ్స్ జట్టు కెప్టెన్ షేక్షావలి రెడ్డి.



రన్నర్స్ ట్రోఫీ అందుకుంటున్న లెజెండ్స్ జట్టు కెప్టెన్ షేక్షావలి రెడ్డి.



మ్యాన్ ఆఫ్ ద సిరీస్ అందుకుంటున్న షహీన్ షా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 24:**
శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్,శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అధ్యాపక బృందానికి గత రెండు రోజులుగా శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గురు రాజా ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు విజయవంతంగా ముగిసాయి. బహుమతి ప్రధానోత్సవానికి నంద్యాల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విజేత జట్టుకు,రన్నర్స్ జట్టుకు, వ్యక్తిగత ప్రతిభ చూపిన క్రీడాకారులకు ట్రోఫీలు, జట్టు సభ్యులకు పతకాలు అందజేసి అభినందించారు. టైటాన్స్,లెజెండ్స్,వారియర్స్ పేర్లతో మూడు జట్లుగా ఏర్పడి క్రికెట్ లీగ్ పోటీలు నిర్వహించగా,ఫైనల్ మ్యాచ్ లో లెజెండ్స్,వారియర్స్ హోరాహోరీగా పోటీ పడగా , వారియర్స్ జట్టు 16 పరుగుల స్వల్ప తేడాతో విజయం సాధించి గురు రాజా ప్రీమియర్ లీగ్ క్రికెట్ ట్రోఫీ కైవసం చేసుకున్నారు. వారియర్స్ జట్టు కెప్టెన్ సుబ్బారావు జట్టు సభ్యులతో కలిసి ట్రోఫీని అందుకున్నారు. లెజెండ్స్ జట్టు కెప్టెన్ షేక్షావలి రెడ్డి రన్నర్స్ ట్రోఫీ అందుకున్నారు.వ్యక్తిగత ప్రతిభకు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ షాహిన్ షా, బెస్ట్ బ్యాట్స్ మన్ గా రాజు, బెస్ట్ ఫీల్డర్ గా చైతు, బెస్ట్ బౌలర్ గా మనోహర్ రెడ్డి, ఫైనల్స్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గోపాల్ ట్రోఫీలు,నగదు బహుమతులు అందుకున్నారు.

భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయుల కోసం సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి తెలియజేశారు.

ఈ ముగింపు కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు మనోహర్ రెడ్డి,శివకుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.



బెస్ట్ ఫీల్డర్ అవార్డు అందుకుంటున్న చైతూ. బహుమతి ప్రధానం చేస్తున్న డాక్టర్ రవి కృష్ణ ,మౌలాలి రెడ్డి, షేక్షావలి రెడ్డి.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రభ
తెలుగు దినపత్రిక



# ఘనంగా రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ అన్నం సుబ్బయ్య ప్రధమ వర్ధంతి వేడుకలు.

**-వ్యవ"సాయం"లోఅన్నం సుబ్బయ్య సేవలు చిరస్మరణీయమని కొనియాడిన ప్రముఖులు.**

**-35 సంవత్సరాలు రైతులతో అనుబంధం వెలకట్టలేనిది. -బలిజ సంఘం ప్రముఖుడిగా సుబ్బయ్య సేవలు చిరస్మరణీయం.**








**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబరు 24:**

నంద్యాల కు చెందిన రిటైర్డ్ వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ స్వర్గీయ అన్నం సుబ్బయ్య (82) ప్రధమ వర్ధంతిని వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు.బుధవారం ఆర్ఎస్ రోడ్డు లో అన్నం సుబ్బయ్య పెద్ద కుమారుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు టిడిపి పరిశీలప్పు ప్రొద్దుటూరు టిడిపి పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్, రెండవ కుమారుడు, అమెరికాలో నివాసముంటున్న ఏ. లీలా రమేష్ ఆధ్వర్యంలో ప్రధమ వర్ధంతి కార్యక్రమం జరిగింది. అన్నం సుబ్బయ్య ప్రధమ వర్ధంతి కార్యక్రమానికి టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ఇంటి ఆదినారాయణ,బాల అకాడమీ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు ఎం. సి. కొండయ్య, కరెస్పాండెంట్ రవీంద్రనాథ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ సాయికృష్ణ, డాక్టర్ అరుణ్ ప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ఎస్ సి కార్పొరేషన్ డైరెక్టర్ పోతురాజు రవికుమార్, మదనపల్లి జనసేన వీర మహిళ, కొండామార్పల్లి ఇంచార్జ్ వి. భవ్య,మాజీ కౌన్సిలర్లు కొండారెడ్డి, కృపాకర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అజ్మీర్, ఆర్యవైశ్య సంఘం నాయకుడు బింగుమళ్ళ శ్యాం సుందర్ గుప్తా, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గోవింద నాయుడు తో వ్యవసాయ శాఖ రిటైర్డ్ అధికారులు, సిబ్బంది, పలువురు ప్రముఖులు రైతులు పాల్గొన్నారు. అన్నం సుబ్బయ్య చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ విద్యలో పీజీ పూర్తి చేసి,వ్యవసాయ శాఖలో ఏవోగా, ఏడిఏ గా, డిప్యూటీ డైరెక్టర్ గా అన్నం సుబ్బయ్య విశిష్ట సేవలు అందించారని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జిల్లా కేంద్రమైన కర్నూలులో ఏపీ విత్తన ధ్రువీకరణ విభాగంలో అధికారిగా పనిచేశారని,వ్యవసాయ శాఖలో వివిధ హొదాల్లో పని చేసిన అన్నం సుబ్బయ్య నంద్యాల, ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గాలలోని వివిధ మండలాల పరిధిలో ఉన్న గ్రామాల్లోని రైతులతో మమేకమై తనకంటూ ఒక ప్రత్యేకమైన అనుబంధాన్ని కొనసాగించి లాభసాటి వ్యవసాయంలో మెలకువలను, సలహాలు సూచనలను రైతులకు క్షేత్రస్థాయిలో అందించడం చిరస్మరణీయమని అన్నారు. 1966 నుంచి 35 సంవత్సరాలు వ్యవసాయ శాఖలో వివాద రహితుడిగా, అత్యంత సౌమ్యుడిగా, రైతులతో మమేకమై వివిధ హొదాల్లో పనిచేసిన అన్నం సుబ్బయ్య 2000 సంవత్సరంలో పదవీ విరమణ చేయడం జరిగింది. పదవీ విరమణ చేసినప్పటికీ తనతో ఎంతో అనుబంధంగా ఉన్న రైతులతో స్నేహ బంధాన్ని కొనసాగిస్తూ వ్యవసాయంలో చేయూతను అందిస్తూ వచ్చారు. గత ఏడాది అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారు. వ్యవసాయ శాఖలో వివిధ హొదాల్లో పని చేసి వందలాది మంది రైతుల ఆదరాభిమానాలు,ఆప్యాయతలు పొందిన అన్నం సుబ్బయ్య ఉమ్మడి కర్నూలు జిల్లాలో బలిజ సామాజిక వర్గం అభ్యున్నతికి కూడా విశిష్ట సేవలు అందించారు.నంద్యాల కేంద్రంగా బలిజ సంఘ ప్రముఖుల్లో ఒకరిగా వివిధ కార్యక్రమాలను నిర్వహించడంలో అన్నం సుబ్బయ్య ప్రముఖ పాత్ర పోషించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా బలిజ సంఘం ప్రధాన కార్యదర్శిగా కూడా బలిజ సంఘీయుల సంక్షేమానికి కృషి చేశారు. అన్నం సుబ్బయ్య ప్రధమ వర్ధంతి లో పలువురు రాజకీయ ప్రముఖులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, పలు సంస్థల ప్రతినిధులు, రైతులు నివాళులర్పించారు. 35 సంవత్సరాలపాటు విధినిర్వహణలో రైతులతో అనుబంధం, వ్యవసాయ శాఖలో మంచితనం కలిగిన అధికారిగా పేరు సంపాదించుకున్న అన్నం సుబ్బయ్య మృతికి నివాళులర్పిస్తూ తమతో ఆయనకు ఉన్న జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

# బీజేపీకి కంచు కోటగా నంద్యాల జిల్లాను చేస్తా..!

**నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు అభిరుచి మధు.**

**మోదీ జన్మదినోత్సవం సందర్భంగా సేవా పక్షోత్సవాలు. - బిజెపి శ్రేణుల భారీ ర్యాలీ మరియు బ్లడ్ క్యాంప్.**










**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు, సెప్టెంబర్ 24:**

నందికొట్కూరులో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు అధ్యక్షతన ఘన ర్యాలీ మరియు బహిరంగ సభ నిర్వహించబడింది. పటేల్ సెంటర్ నుండి ప్రారంభమైన ర్యాలీని జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ర్యాలీలో జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు, ప్రజలు సమాహారమై నినాదాలతో మద్దతు తెలిపారు.సభలో అభిరుచి మధు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో నంద్యాల జిల్లాను బీజేపీ కంచు కోటగా మార్చే తుది లక్ష్యాన్ని స్పష్టం చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసి, కార్యకర్తలకు స్థిరమైన కేంద్రాలుగా మారుస్తామని తెలిపారు.

అలాగే, కూటమి ప్రభుత్వంలో బీజేపీకి కేటాయించిన ఎన్ని సీట్లు ఉన్నా, ఆ ప్రాంతాల్లో తప్పకుండా బీజేపీ జెండా ఎగరవేస్తామన్నారు. ఆయన మాటల్లో ధైర్యం, పట్టుదల స్పష్టంగా ఉండగా, కార్యకర్తలలో ఉత్సాహం పుడిపెట్టింది. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, గూడూరు రవికుమార్, మండల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రజా సేవా చైతన్యానికి మద్దతుగా, మేఘా బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేసి, రక్త దాన కార్యక్రమం ద్వారా సమాజానికి సేవ సేవ చేయవచ్చునని

అభిరుచి మధు అన్నారు. “ప్రజల కోసం, పార్టీ కోసం మన ప్రయత్నం ఎప్పటికీ కొనసాగుతుంది. నంద్యాల జిల్లా ప్రతి నియోజకవర్గంలో బీజేపీ ఉద్యమం బలంగా నిలబడేలా చేస్తాము. జెండా ఎగరడం మాత్రమే కాదు, సేవా కార్యక్రమాలు, ప్రజల చైతన్యం అన్ని బలపరిచేలా చేస్తాం.”

ఈ కార్యక్రమం, ర్యాలీ, బహిరంగ సభ, బ్లడ్ క్యాంప్ కేంద్రమైనది గా నిలిచినది, స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలందరి ఉత్సాహానికి నిలువెత్తు లాంటి అనుభవంగా మారింది.

# నంద్యాల అభివృద్ధి పై సీఎం చంద్రబాబుతో భూమా బ్రహ్మానందరెడ్డి భేటీ.



**ఆంధ్ర ప్రగతి అమరావతి, సెప్టెంబర్ 23:**నిన్న రాత్రి రాష్ట్ర సచివాలయం నందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసి నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పలు ముఖ్యాంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా నంద్యాల నియోజకవర్గంలో ఎదురవుతున్న సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతం, మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే నంద్యాలలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి తీసుకోవలసిన వ్యూహాత్మక చర్యలపై కూడా సమగ్రంగా చర్చించారు. భేటీ సందర్భంగా నంద్యాల ప్రజల అభివృద్ధే తన ప్రథమ కర్తవ్యం అని భూమా బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. ప్రజల అంచనాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు జరుగేందుకు సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.

# నల్లమల ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ జామ్.

## వాహనాల రాకపోకలను పునరుద్ధించిన పోలీసులు.







**ఆంధ్ర ప్రగతి మహానంది, సెప్టెంబర్ 24:**
నంద్యాల గిద్దలూరు నల్లమల అటవీ ప్రాంతంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై బుధవారం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బెంగళూరు నుంచి విజయవాడకు వెళుతున్న ఓ భారీ క్రేను నల్లమల అటవీ ప్రాంతంలో మలుపులు తిరిగే సమయంలో రోడ్డుకు అడ్డంగా నిలిచిపోయింది. దీంతో గిద్దలూరు వైపు నుంచి నంద్యాలకు, నంద్యాల వైపు నుంచి గిద్దలూరు వైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దాదాపు మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ ఎక్కడికి అక్కడ నిలిచిపోవడంతో గిద్దలూరు- మహానంది పోలీసులు 3 గంటలకు పైగా శ్రమించి ట్రాఫిక్ ని క్లియర్ చేశారు. కొన్ని వాహనాలను ముందస్తు జాగ్రత్తగా దిగుమెట్ట అటవీ ప్రాంతం చెక్ పోస్ట్ వద్ద అధికారులు నిలిపివేశారు.

# ఇతరులకు సేవ చెయ్యడం లోనే సంతోషం.




**ఆంధ్ర ప్రగతి శిరివేళ్ళ సెప్టెంబర్ 24:** సిరివెళ్ల మండల పరిధిలోనియర్రగుంట్ల ఆధునిక యుగంలో సంతోషం యొక్క నిర్వచనం మారిపోయిందని నిజమైన సంతోషం పరులకు చేయటంలోనే ఉందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా: ఇంద్రావతి అన్నారు. జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక గంగుల తిమ్మారెడ్డి డిగ్రీ కళాశాలలో బుధవారం వేడుకలు జరిగాయి. ఎన్ఎస్-ఎస్ సమన్వయ కర్త సిహెచ్. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ 1969 సంవత్సరంలో వీకేఆర్ వి రావు కేంద్ర విద్యా శాఖ మంత్రిగా ప్రారంభించారని కళాశాలలో యువత దీనివలన సేవాభావం అలవర్చుకొన్నారని వారి వలన అభివృద్ధికి ద్వారాలు ఏర్పడినన్నారు.ప్రస్తుతం ఉన్న రాజకీయా నాయకులలో ఎక్కువమంది కళాశాల స్థాయిలో ఎన్ఎస్ఎస్ లో ఉండి సేవ చేశారని విషయం విద్యార్థులు గుర్తుంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా మంత్రి నిమ్మల కూతురు వివాహం

## దంపతులను ఆశీర్వదించిన బాబు, లోకేశ్



**పాలకొల్లు,,సెప్టెంబర్24ఆంధ్ర ప్రగతి** ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ వివాహానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ (హాజరయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో బ్రాడీపేటలో నిర్వహించిన వేడుకలకు వీరిద్దరూ వచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు. కల్యాణవేదిక వద్ద సీఎం చంద్రబాబుకు భారీ గజమాలతో మంత్రి నిమ్మల స్వాగతం పలికారు. ప్రజలు, నాయకులకు అభివాదం చేస్తూ లోకేశ్ కాలినడకన కల్యాణవేదిక వద్దకు చేరుకున్నారు. వివాహ వేడుకకు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు, పెద్ద సంఖ్యలో తెదేపా కార్యకర్తలు హాజరయ్యారు. దీంతో పాలకొల్లులో సందడి వాతావరణం నెలకొంది.

# భవవాసి వాగుపైన వంతెన నిర్మాణాన్ని త్వరగా చేపట్టాలి.

## చీఫ్ ఇంజనీర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చిన ఇస్కాల గ్రామస్తులు.

## - బ్రిడ్జి మంజూరు విషయంపై సానుకూలంగా స్పందించి చీఫ్ ఇంజనీర్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా సెప్టెంబర్24:**
నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజవర్గం, పాములపాడు మండలం, ఇస్కాల గ్రామస్థులమైన మేము తెలియజేయునది ఏమనగా మా ఇస్కాల గ్రామం కె జి కర్నూలు-గుంటూరు రోడ్డుకు కంబాలపల్లె గ్రామానికి 3 కె ఎం దూరంలో మండల కేంద్రంమైన పాములపాడు 4 కె ఎం దూరంలో అదే విధముగా నందికోట్కూరు పట్టణానికి 33 కిలో మీటర్ల దూరములో ఉన్నది. ఇస్కాల గ్రామం నుండి కంబాలపల్లె కు వెళ్లే మార్గంలో 1.5 కి.మీ. దూరములో భావనాసి వాగును దాటుకొని వెళ్ళవలసి ఉన్నది. సదరు బావనాసి వాగు ఎగువ ప్రాంతమున నల్లమల అటవీ ప్రాంతములో వర్షాలు కురుసినప్పుడు 4 నెలలు పాటు ఉధృతంగా ప్రవహించడం వలన మా గ్రామమునకు మండల కేంద్రమునకు రాకపోకలు నిలిసిపోవును. ఒకవేళ ఆత్మకూరు మీదుగా తిరిగి వెళ్ళడానికి 23 కిలోమీటర్లు దూరం ప్రయాణం చేసి కె జి రోడ్డు %ఁ% పాములపాడు మండల కేంద్రానికి చేసుకోవలసి వస్తున్నది తదుపరి, సదరు సమస్యకు పరిష్కారముగా సదరు భవనాసి వాగుపై వంతెన నిర్మిస్తే సుమారు కె జి రోడ్డును చేరుకోవడానికి 20 కె ఎం దూరం తగ్గుతుందని గత కొన్ని సంవత్సరములుగా మా గ్రామస్తులు అధికారుల వారిని ప్రజా ప్రతినిధులను పలుమార్లు విజ్ఞప్తి చేయడము జరుగుచున్నది. అయినప్పటికి నేటి సదరు విషయమై ఎలాంటి చర్యలు గైకొనబడటం లేదు తదుపరి, భవనాసి వాగుకు అటువైపు కంబాలపల్లె పొలిమేరలో ఇస్కాల గ్రామానికి చెందిన రైతులు 200 ఎకరాల పొలం సాగు చేస్తూ ఉన్నారు. సదరు పొలం పనులు జరుగు సమయములో భవనాసి వాగు ఉధృతంగా ప్రవాహించడం వలన వ్యవసాయ కూలీలు, రైతులు కాలినడకన మరియు ఎద్దుల బండ్ల పై వ్యవసాయ పనులకు వెళ్ళుటకు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు.అదే విధముగా మండల కేంద్రమునకు ప్రతిరోజూ వెళ్ళు చేతి వృత్తుల వారు, తాపీ మేస్త్రీలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగస్తులు ఈ వాగు ను ప్రమాదం అని తెలిసినా కూడ తప్పనిసరి అత్యవసర పరిస్థితుల వలన దాటవలసి వచ్చి ఈ క్రమంలో పశువులు, బైకులు, మనునుషులు ప్రవాహానికి కొట్టుపోయిన సందర్భలు చాలా ఉన్నాయి అదే విధముగా మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తము కర్నూలు జిల్లా కేంద్రానికి అత్యవసర వైద్య సేవాల కోసం ఆసుపత్రులకు వెళ్లడానికి మండల కేంద్రంలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్ ఎంపీడీవో ఎంఆర్ఓ, వంటి ప్రభుత్వకార్యాలయములకు అవసరాల కోసం వెళ్లడానికి ప్రజలు చాలా ఇబ్బందులు గురవుతున్నారు. అలాగే ఈ కేజీ రోడ్డు నుండి మా గ్రామం మీదుగా దుద్యాల, లింగాల, చెలిమిళ్ళ, నందికుంట, కొత్తపల్లి గ్రామాలకు మరియు సప్తనదుల సంగమేశ్వర దేవస్థానం, చదువుల తల్లి కొలనుభారతి పుణ్యక్షేత్రములకు ఈ దారి ద్వారా వెళ్ళినచో దూరం మరియు సమయం తగ్గును. తదుపరి, ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైల మహా క్షేత్రము నందు జరుగు మహా శివరాత్రి, ఉగాధి పండుగల సందర్భముగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర భక్తులు కాలినడకన వేల సంఖ్యలో ఈ భవనాసి ఒడ్డున గల ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన శ్రీశైలం క్షేత్రం ముఖద్వారంగా మొదటి పాదంగా ప్రసిద్ధి చెందినటువంటి సందీశ్వర స్వామి దేవాలయం వారి దర్శనం చేసుకొని శ్రీశైలం కేత్రమునకు బయలుదేరుతారు.కావున, ఇస్కాల గ్రామ ప్రజల, రైతుల, కూలీల భద్రత, ఆరోగ్యం, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని మా గ్రామ ప్రజల పడుతున్న ఇబ్బందులను దయతో పరిశీలించి దీర్ఘకాలికముగా పోరాటము చేయుచున్న భవవాసి వాగుపైన వంతెన నిర్మాణాన్ని చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమానికి ఏరువ నాగలక్ష్మి రెడ్డి, కురువ లింగస్వామి, ఏర్వ శ్రీనివాసరెడ్డి,
ఎం చిన్న స్వామన్న, జి సంజీవ,టి శివన్న, బి పెద్దన్న, ఎన్ చిన్న పకీరయ్య, ఎం రాముడు, ఎన్ రమణయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# రేబిస్ వ్యాధి పై ప్రజల్లో అవగాహణ అవసరం.

## సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.

**ఆంధ్ర ప్రగతి డోన్ సెప్టెంబర్ 24:**
కుక్కలు, ఇతర పెంపుడు జంతువుల్లో ఉండే రేబిస్ వైరస్..! వాటి కాటు ద్వారా మనిషి శరీరంలోకి చేరుతోంది. ఒక్కొక్కసారి రేబిస్ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తె ప్రాణాలతో బయటపడడం చాలా కష్టం. కాబట్టి రేబిస్ రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవటం చాలా అవసరం. అయితే రేబిస్ వైరస్ జంతువుల లాలాజలం ద్వార మనుషులకు ఇతర జంతువులకు వ్యాపిస్తుంది. కుక్క కరిచిన గాటు ను, స్థలాన్ని బట్టి వ్యాధి లక్షణాలు ఒక్క రోజు నుండి చాలారోజుల తర్వాత కాని ఈ వ్యాధి లక్షణాలు బయటపడె అవకాశం ఉంది. అది శరీరంలో ప్రవేశించిన తర్వాత కూడ దానిని సమర్థంగా అడ్డుకునే టీకాలున్నాయి. కాబట్టి సకాలంలో స్పందిస్తే రేబిస్ని నియంత్రించడము సాధ్యమేనని వైద్యనిపుణులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెల 28న "ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని కుక్క కాటు వ్యాధికి టీకాలు కనుగొన్న శాస్త్రవేత్త డాక్టర్ శ్రీ లూయిస్ పాశ్చర్ గుర్తుగా ప్రపంచ రేబిస్ నివారణ దినోత్సవం గురించి ప్రజల్లో అవగాహణ కల్పించెందుకు గాను ప్రపంచ ఆరోగ్య సంస్థలు పని చేస్తున్నాయి.



పి. మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త ,డోన్

రేబిస్వ్యాధి కుక్కతో కాకుండా, పిల్లుల్లు వంటి మిగతా జంతువుల కారణంగా కూడా వచ్చే అవకాశం ఉన్నా, రేబిస్ మరణాల్లో 99 శాతం కేసులకు కుక్క కాటు వల్లనే వస్తుంది. ఈ వ్యాధికారక క్రిమిని 'లిస్సా వైరస్' అంటారు. ఇది జంతువుల లాలాజలం (సొంగ)లో ఉంటుంది. ఇది మనుషుల్లోనే కాదు, జంతువుల్లోనూ రేబిస్ వ్యాధిని కలిగిస్తుంది. ఈ వైరస్ ఉన్న జంతువులు, ముఖ్యంగా కుక్కలు మనుషుల్ని కరిచినా, శరీరం మీద గాయాలున్న చోట నాకినా వెంటనే శరీరంలోకి ప్రవేశిస్తుంది. అలాంటి సందర్భాల లో వెంటనే వైద్యనిపుణులను సంప్రదించి చికిత్స పొంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి సూచించారు.

కుక్క కరిచినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు
చాలా మంది కుక్క కరిచిన చోట గాయం మీద పసుపు, మన్ను... ఇలా ఏదో ఒకటి చల్లుతుంటారు. కానీ అలా చేయకూడదు. కుక్క కరిచినచోట కాల్చడం, యాసిడ్ పోయడం కూడా చెయ్యరాదు.ఆకు పసర్లు,చెట్ల మందుల వంటివేవీ గాయాలపై రాయరాదు. కుక్క కరిచిన చోట వేడి నీటి తో శుభ్రంగా కడగాలి. శరీరంలోకి వైరస్ ప్రవేశించకుండ జాగ్రత్త పడాలి. వెంటనే టీ టీ ఇంజక్షన్ మరియు కుక్క కాటు ఇంజక్షన్లు ఖచ్చితంగా వైద్యనిపుణులను సంప్రదించి వైద్యచికిత్స చేయించుకోవాలి. టీకాలు వేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.
అలాగే కరిచిన కుక్కను 10-15 రోజులు గమనిస్తు ఉండాలి.

### కొన్ని ముందు జాగ్రత్తలు

పిల్లలు అందరుకలిసి ఆడుకొనెటప్పుడు కుక్కలపై రాళ్ళు రువ్వటం లాంటివి చెయ్యరాదు. వీధుల్లో ఏదైన కుక్క పిచ్చి పట్టినట్టు ,నోటి నుండి లాలాజలం కారటం లాంటివి కనిపిస్తె మున్సిపాలిటి సిబ్బందికి తెలియజేసి వాటి నుండి కాపాడుకోవాలి. పెంపుడు కుక్కలకు తప్పని సరిగా టీకాలు వేయించాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

# చేనేతలకు ఉపాధితో భరోసా

## ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ -స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రొగ్రామ్ మంజూరు

## ఎమ్మెల్యే బాలకృష్ణతో కలసి సమీక్షించిన మంత్రి సవిత

అమరావతి,**సెప్టెంబర్24ఆంధ్ర ప్రగతి**హిందూపూరంలో చేనేతలకు ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) మంజూరు చేసినట్లు- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ క్లస్టర్ తో 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో ఉన్న తన పేషీలో ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) ఏర్పాటు-పై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రొగ్రామ్ (ఎస్సీడీపీ) ఏర్పాటు-పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. అంతకుముందు హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు-, నేతన్నలకు శిక్షణ అందించే విషయమై ఫ్యాషన్ డిజైనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, రూ. 1.51 కోట్లతో ఏర్పాటు- చేస్తున్న ఎస్సీడీపీకి కేంద్రం రూ.1.44 కోట్లు-, లబ్ధిదారులు రూ.7.12 లక్షలు వాటాగా ఇవ్వనున్నారన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్.హెచ్.డి.పి) కింద కేంద్ర ప్రభుత్వం హిందూపురానికి ఎస్సీడీపీ మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నేతన్నలకు ఉపాధి లభించడంతో పాటు వారికి నేటితరం అభిరుచులకు అనుగుణంగా దుస్తుల తయారీలో శిక్షణ ఇవ్వనుమన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందిస్తూ, నూతన చేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో నేతన్నలకు శిక్షణిచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్ ను దృష్టిలో పెట్టు-కుని చేనేత దుస్తుల రూపకల్పనపై నేతన్నలకు శిక్షణ ఇవ్వనున్నట్లు- వెల్లడించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఎస్సీడీపీ ఎంతో దోహదపడుతుందన్నారు. సిల్క్ శారీలో పట్టు- ఎంతో కీలకమని మంత్రి సవిత తెలిపారు. సిల్క్ శారీ తయారీలో అవసరమైన పట్టు- రాష్ట్రంలో ఉత్పత్తి కావడం లేదని, దీంతో బెంగుళూరు ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో పట్టు- సాగు పెంచేలా చర్యలు తీసుకుంటు-న్నట్లు- వెల్లడించారు. ఇతర ఏ పంటల్లో లేనంత రాబడి పట్టు-సాగులో వస్తోందని, దీనిపై రైతుల్లో అవగాహన కల్పించనున్నామని తెలిపారు. పట్టు- ఉత్పత్తి పెంచి, తద్వారా సిల్క్ చీరల తయారీలో ఏపీ బ్రాండ్ పెంచేలా నిర్ణయించినట్లు- మంత్రి సవిత తెలిపారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర చేనేత,

# పన్నుల తగ్గింపు..సంస్కరణ అవుతుందా?

**విజయవాడ,సెప్టెంబర్24ఆంధ్ర ప్రగతి** జిఎస్టీ తగ్గింపును సంస్కరణలుగా చెప్పుకుంటూ....ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు. ఇది ఎలా సంస్కరణ అవుతుందో ప్రధాని మోడీ, ఆయనను కీర్తిస్తున్న వారు చెప్పాలి. ప్రజలు కట్టే పన్నులతో అభివృద్ధి చేశామని చెబుతున్న వారు ఎంతగా వంచిస్తున్నారో అర్థం చేసుకోవాలి. ఎంపిలు, ఎమ్మెల్యేల జీతాలు తగ్గిస్తే సంస్కరణ అనుకోవాలి. వారికి పెన్షన్లు తొలగిస్తే అది కూడా ఓ సంస్కరణగా భావించవచ్చు. గవర్నర్ వ్యవస్థను తొలగిస్తే సంస్కరణ అనుకోవాలి. ఆరోవేలుగా ఉన్న శాసనసన మండలులను రద్దు చేస్తే అదీ ఓ సంస్కరణ అనుకోవాలి. అలాగే ఎంపిటిసి, జడ్పీటిసిలను రద్దు చేసినా ఓ సంస్కరణగానే గుర్తించాలి. ఇకపోతే ఉచిత పథకాలను రద్దుచేస్తే సంస్కరణలు అనుకోవచ్చు. కానీ ఇవేవీ చేయకుండా 8ఏళ్ల క్రితం జిఎస్టీని తీసుకుని వస్తూ..ఒకే దేశం ఒకే పన్ను అంటూ గొప్పలు చెప్పుకుని ప్రజలను పన్నుల రూపంలో పీల్చి పిప్పి చేశారు. కానీ ఏనాడు తగ్గించమని అడిగినా ససేమిరా అన్నారు. హెల్త్ స్కీమ్‌లు, ఇన్సూరెన్స్‌ల పైన వేసిన జిఎస్టీని తగ్గించమని పార్లమెంట్ వేదికగా కోరితే నిర్ద్వందంగా తిరస్కరించిన ఘనత ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ది. కనీసం ఆలోచిస్తామని కూడా చెప్పలేదు. స్వయంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నో చెప్పారు. అలాంటి వారు ఇవాళ ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న తరుణంలో జిఎస్టీ స్లాబులను తగ్గించారు. ఇదికేవలం పెంచిన దాంటలో తగ్గింపు మాత్రమే. ఇది సంస్కరణ ఎలా అవుతుందో చెప్పాలి. మోడీని సమర్థిస్తూ..నిత్యం కీర్తిస్తున్న చంద్రబాబు సైతం గొప్ప ఆర్థిక సంస్కరణగా చెప్పుకోవడం, అసెంబ్లీలో తీర్మానం చేయడం విడ్డూరం కాక మరోటి కాదు. ఉమ్మడి ఎపిలో బియ్యం ధరలను పెంచిన చంద్రబాబు ఇప్పుడు ఎందుకు పెంచడం లేదో చెప్పాలి. ఏళ్ల తరబడి ప్రజలను పీల్చి పిప్పి చేసిన అనంతరం వస్తు సేవల పన్ను విధానంలో కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా తీసుకువచ్చిన మార్పుల తీరు చూస్తుంటే ఎంతగా రాజకీయ చతురత చూపాలనుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ చర్యతో భారీ మొత్తంలో పన్నులు తగ్గాయని, సామాన్యులు పండగ చేసుకోవచ్చని పాలకులు చెబుతున్న ప్పటికీ వాటి ఫలితాలు సామాన్యులకు అందడంపై సందేహాలు నెలకొన్నాయి. అయినా ఇంతకాలం ఎందుకు పండగ చేసుకోనీయలేదన్న ప్రశ్నలకుకూడా సమాధానం రావాలి. ఈ నెల 22వ తేదీ నుండి నూతన జిఎస్‌టి విధానం అమలులోకి రాగా, ఒక రోజు ముందు దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దసరా, దీపావళి పండగ సీజన్‌ను 'జిఎస్‌టి సేవింగ్స్ ఫెస్టివల్'గా అభివర్ణించడం మసిపూసి మారేడు కాయ చేయడం అంటారు. ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామిగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీని అభినందిస్తూ అసెంబ్లీ ఉభయ సభల్లోనూ తీర్మానాలు చేసింది. శాసనసభలో జిఎస్‌టి 2.0 వల్ల కలిగే ప్రయోజనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుదీర్ఘ ప్రసంగం చేశారు. అయితే, ప్రధాని నరేంద్రమోడీగానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గానీ ఇన్ని సంవత్సరాల పాటు ప్రజలపై మోపిన భారాన్ని గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం గమనార్హం. అలాగే ఒక




కుటుంబానికి కలిగే ప్రయోజనం ఎంతో కూడా వారు చెప్పలేదు. నిజానికి, ఏ వస్తువుపై ఎంత ధర తగ్గుతుందన్న నిర్దిష్టమైన వివరాలను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెల్లడించడంలేదు. ఇప్పటికీ షాపుల వారు మాత్రం పాత ధరలనే అమ్ముతున్నారు. జిఎస్టీ మార్పులపై ప్రకటన చేయడం లేదు. టీవీ షోరూమ్‌లు, కార్ల షోరూమ్‌లలో మాత్రం కొంత హడావిడి కనిపిస్తోంది. ఏకీకృత పన్ను విధానం పేరుతో కార్పొరేట్ల ప్రయోజనాల కోసం జిఎస్‌టిని 2017లో దేశంపై నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం రుద్దింది. దశాబ్దాలుగా అనుసరించిన ఉదారవాద ఆర్థిక విధానాల ఫలితంగా సామాన్యుడి కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గింది.

జిఎస్‌టిలో ఉన్న సంక్లిష్టత, అపరిమిత శ్లాబుల కారణంగా నిత్యావసర ధరలు భారీగా పెరిగి దేశ వ్యాప్తంగా గగ్గోలు చెరేగింది. ప్రతిపక్షాలు దీనిని గబ్బర్‌సింగ్ ట్యాక్స్‌గా అభివర్ణించాయి. మరోవైపు చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు మూతపడి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా తగ్గాయి. అదే సమయంలో ట్రంప్ టారిఫ్‌ల ప్రభావమూ పడింది. దీంతో ప్రజల ప్రయోజనాలు ఎలా ఉన్నప్పటికీ కార్పొరేట్ల కోసమైనా దేశీయ మార్కెట్‌ను పెంచడం కోసం జిఎస్‌టిని తగ్గించక తప్పనిస్థితి ఏర్పడింది. వారికి లాభం చేకూర్చా లంటే జిఎస్టీ తగ్గించాలన్న పరిస్థితి ఎదురయ్యింది. దీనికితోడు చుట్టుపక్కల దేశాల్లో ప్రజల్లో అసహనం పెల్లుబికింది. ఇవన్నీ గమనించిన ఏలినవారు జిఎస్టీ తగ్గించడం తప్పదని గుర్తించారు. కార్పోరేట్లు కూడా ధరల తగ్గింపు గురించి ఇచ్చిన సూచనలు పాటించారని అర్థం అవుతోంది. అదే సమయంలో ధరలను నేరుగా తగ్గించే అవకాశాలను మాత్రం పరిశీలించడం లేదు. స్టీలు, సిమెంట్, ఔషధాల ధరలను తగ్గించడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 55 లక్షల కోట్ల రూపాయలను గత ఏడు సంవత్సరాల్లో జిఎస్‌టి ద్వారా ప్రజల మూలుగలు పిండి మోడీ సర్కారు వసూలు చేసింది. దేశంలో కోట్లాది మందికి ఉపాధి కల్పించే చేనేత రంగానికి అవసరమయ్యే ముడి సరుకులను అదే శ్లాబులో ఉంచారు. కొన్ని రకాల ఔషధాలను జీరో శ్లాబులో ఉంచినట్లు- చెబుతున్నప్పటికి, వాటి తయారీకవసరమైన ముడి పదార్థాలపై పన్ను విధించారు. జిఎస్‌టి అమలులోకి వచ్చిన 24 గంటల తరువాత కూడా పాలతో పాటు- నిత్యావసర వస్తువుల ధరలు తగ్గలేదు. పాత స్టాక్‌కు తగ్గింపు వర్తించదని అంటున్నారు. పలు సంస్థలు తమ ఉత్పత్తుల ధరలను కొద్ది రోజుల కిందటే పెంచాయి. వీటిపై జిఎస్‌టిని తగ్గించినా,పెద్దగా ఫలితం కనిపించడంలేదు. సామాన్యుడికి ప్రయోజనం కలిగించాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఏమాత్రం ఉన్నా జిఎస్‌టి రేట్ల తగ్గింపు వివరాలను నిర్దిష్టంగా సరుకుల వారీగా ప్రకటించాలి. అలాగే కరోనా తరవాత ఇబ్బడిముబ్బడిగా పెంచిన ఔషధాల ధరలను తగ్గించాలి. రాజకీయనాయకులు జీతభత్యాలను వెంటనే తగ్గించాలి. రాజకీయ నాయకులకు పెన్షన్లు ఎత్తేయాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన వంటి చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. అప్పుడే దేశీయ ఉత్పత్తులకు, ఎంఎస్‌ఎంఇలకు ఊతం లభిస్తుంది. ఈవిషయాలపై స్పష్టత ఇస్తే..అందుకు అడుగులు వేస్తే వాటిని మాత్రమే సంస్కరణలు అనవచ్చు.

# ఫైనల్లో భారత్

## 41 రన్స్‌తో బంగ్లా చిత్తు
## బాదేసిన అభిషేక్ శర్మ
## తిప్పేసిన కుల్దీప్ యాదవ్




దుబాయ్: వరుస విజయాలతో జోరు మీదున్న భారత్.. ఆసియా కప్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. అభిషేక్ శర్మ (37 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 75) ధనాధన్ అర్ధ శతకంతోపాటు బౌలర్లు రాణించడంతో.. బుధవారం జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో టీమిండియా 41 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌ను చిత్తు చేసింది. తొలుత భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 168/6 స్కోరు చేసింది. హార్దిక్ పాండ్యా (38), శుభ్‌మన్ గిల్ (29) రాణించారు. రిషద్ హుస్సేన్ రెండు వికెట్లు పడగొట్టాడు. అనంతరం ఛేదనలో బంగ్లా 19.3 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌటైంది. సైఫ్ హసన్ (69), పర్వేజ్ హొస్సేన్ ఇమాన్ (21) మినహా మిగతా బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. కుల్దీప్ మూడు.. బుమ్రా, వరుణ్ చక్రవర్తి చెరో రెండు వికెట్లు దక్కించుకొన్నారు. అభిషేక్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. సూపర్-4లో నాలుగు పాయింట్లతో టీమిండియా తొలి ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకోగా.. శ్రీలంక టోర్నీ నుంచి నిష్క్రమించింది. గురువారం పాకిస్థాన్, బంగ్లాదేశ్ మధ్య జరిగే మ్యాచ్‌తో రెండో బెర్త్ ఎవరికి దక్కుతుందో తేలుతుంది. లిట్టన్ దాస్ వెన్నునొప్పితో బాధపడుతుండడంతో జాకెర్ అలీ బంగ్లా తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించాడు.

సైఫ్ ఒంటరి పోరాటం చేసినా.. టీమిండియా బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టడంతో బంగ్లా ఏదశలోనూ మ్యాచ్‌లోకి రాలేకపోయింది. రెండో ఓవర్‌లో ఓపెనర్ తన్జిద్ హసన్ (1)ను అవుట్ చేసిన బుమ్రా.. ఆరంభంలోనే బంగ్లాను దెబ్బకొట్టాడు. దీంతో సైఫ్, పర్వేజ్ ఆచితూచి ఆడడంతో స్కోరు బోర్డు మందకొడిగా కదిలింది. అయితే, నాలుగో ఓవర్‌లో వరుణ్ బౌలింగ్‌లో రెండు వరుస బౌండ్రీలతో దూకుడు పెంచిన పర్వేజ్.. ఆ తర్వాతి ఓవర్‌లో బుమ్రా బౌలింగ్‌లో సిక్స్ బాదాడు. దీంతో ఆరు ఓవర్లకు బంగ్లా 44/1తో నిలిచింది. మధ్య ఓవర్లలో స్పిన్నర్లు కుల్దీప్, అక్షర్ పరుగులను కట్టడి చేస్తూ బంగ్లా బ్యాటర్లపై ఒత్తిడి పెంచారు. ధాటిగా ఆడే ప్రయత్నం చేస్తున్న పర్వేజ్‌ను అవుట్ చేసిన కుల్దీప్.. రెండో వికెట్‌కు 42 పరుగుల భాగస్వామ్యాన్ని విడదీశాడు. మరోవైపు సైఫ్ వీలు చిక్కినప్పుడల్లా షాట్లు ఆడుతూ స్కోరు బోర్డును నడిపించాడు. కాగా, 10వ ఓవర్‌లో తన బౌలింగ్‌లో సిక్స్ బాదిన హ్రిదయ్ (7)ను అక్షర్ అదే ఓవర్‌లో క్యాచౌట్ చేశాడు. ఆ తర్వాత షమీమ్ (0)ను వరుణ్




బౌల్డ్ చేయడంతో.. బంగ్లా 74/4తో ఇబ్బందుల్లో పడినట్టు కనిపించింది. జాకెర్ అలీ (4)ని సూర్య రనౌట్ చేశాడు. మరోవైపు అక్షర్ వేసిన 14వ ఓవర్‌లో రెండు సిక్స్‌లతో అర్ధ శతకం పూర్తి చేసుకొన్న సైఫ్.. జట్టు స్కోరును సెంచరీ దాటించాడు. బంగ్లా విజయానికి చివరి 5 ఓవర్లలో 61 పరుగులు కావల్సి ఉండగా.. సైఫుద్దీన్ (4)ను వరుణ్ వెనక్కిపంపాడు. 17వ ఓవర్‌లో రిషద్ (2), తన్జిమ్ హసన్ (0)ను కుల్దీప్ వరుస బంతుల్లో పెవిలియన్ చేర్చగా.. సైఫ్‌ను బుమ్రా అవుట్ చేయడంతో బంగ్లా పోరాటం ముగిసింది.

'డెత్'లో డీలా..

డాషింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ అదిరే ఆరంభాన్నిచ్చినా.. మిగతా బ్యాటర్ల వైఫల్యంతో భారత్ ఓ మాదిరి స్కోరుకే పరిమితమమైంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా పవర్‌ప్లే తొలి మూడు ఓవర్లలో 17 పరుగులే చేసినా.. ఆ తర్వాత ఓపెనర్లు అభిషేక్, గిల్ బ్యాట్లు ఝులిపించారు. నాలుగో ఓవర్‌లో నసుమ్ అహ్మద్ బౌలింగ్‌లో గిల్ 4, 6తో జోరు చూపగా.. అభిషేక్ సిక్స్‌తో మొత్తం 21 పరుగులు లభించాయి. ఇక్కడి నుంచి టాప్ గేర్‌లో సాగిన శర్మ రెండు సిక్స్‌లు, నాలుగు ఫోర్లు బాదడంతో.. ఆరు ఓవర్లు ముగిసే సరికి భారత్ 72/0తో భారీ స్కోరు చేసేలా కనిపించింది. కానీ, మధ్య ఓవర్లలో స్పిన్నర్ రిషద్.. గిల్‌తోపాటు వన్‌డౌన్ బ్యాటర్ శివం దూబే (2)ను అవుట్ చేసి టీమిండియా జోరుకు బ్రేకులు వేశాడు. దీంతో తొలి వికెట్‌కు 77 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. మరోవైపు సింగిల్‌తో అభిషేక్ ఫిఫ్టీ పూర్తి చేసుకొన్నాడు. ఈ క్రమంలో కొంతసేపు స్తబ్దుగా ఉన్న అభిషేక్.. 11వ ఓవర్‌లో 6,4తో మరోసారి బ్యాట్‌కు పని చెప్పడంతో జట్టు స్కోరు సెంచరీ మార్క్ దాటింది. ధాటిగా ఆడుతున్న అభిషేక్ అనవసరంగా రనౌట్ కాగా.. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (5) స్వల్ప స్కోరుకే పెవిలియన్ చేరడంతో టీమిండియా బ్యాటింగ్ ఒక్కసారిగా కుదుపులకు లోనైంది. తిలక్ వర్మ (5) కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. అయితే, డెత్ ఓవర్లలో హార్దిక్ పాండ్యాకు అక్షర్ పటేల్ (10 నాటౌట్) జత కలవడంతో స్కోరు బోర్డు పరుగులు పెడుతుందని అంతా భావించారు. కానీ, బంగ్లా బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేయడంతో.. వీరిద్దరూ 34 బంతుల్లో 39 పరుగుల భాగస్వామ్యాన్ని మాత్రమే నమోదు చేశారు. అడపాదడపా షాట్లు ఆడిన పాండ్యా ఇన్నింగ్స్ ఆఖరి బంతికి పెవిలియన్ చేరడంతో.. టీమిండియా 170 మార్క్‌ను కూడా అందుకోలేక పోయింది.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు నిధులు

## రూ. 1612.37 కోట్ల రూపాయలను విడుదల

హైదరాబాద్,ˇ,**సెప్టెంబర్24ఆంధ్ర ప్రగతి** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులకు రూ. 1612.37 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు- హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం తెలిపారు. అర్హులైన పేదలందరికీ సొంత ఇంటి వసతి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదనీ, ఈ పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.12 లక్షల ఇళ్ల పనులు ప్రారంభం కాగా, ఇంతవరకు సుమారు ఒక లక్షా యాభై వేలకు పైగా చెల్లింపులు చేసినట్లు- ఆయన బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటి నిర్మాణపు పనుల దశలను బట్టి లబ్ధిదారులకు విడతల వారీగా మొత్తం 5 లక్షల రూపాయలను వారి ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నామని వివరించారు.లబ్ధిదారుల్లో ఎవరికైనా బిల్లు మొత్తం జమ కానిపక్షంలో, వారు తమ అక్కౌంట్ ఉన్న బ్యాంకుకు వెళ్లి ఆధార్ నెంబర్ ను ఖాతాకు అనుసంధానించుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 వేల పైచిలుకు గ్రామాలు, సుమారు 4 వేల మున్సిపల్ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల పనులు జోరుగా సాగుతున్నాయని, అనేక ప్రాంతాల్లో ప్రతినిత్యం ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. పూర్తి పారదర్శకమైన విధానంతో, అధునాతన టెక్నాలజీని వినియోగించుకుంటూ ప్రతి సోమవారం నాడు లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈ వారంలోనే (24 ÷ూ।÷ఔ నాటికి) రికార్డు స్థాయిలో 17 వేల ఇండ్ల పురోగతికి సంబంధించిన బిల్లుల నిమిత్తం రూ.188.35 కోట్లను లబ్ధిదారులకు విడుదల చేసినట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

--------------------

# ఆత్మహత్య చేసుకున్న నీట్ టాపర్



ముంబై, ˇ,**సెప్టెంబర్24ఆంధ్ర ప్రగతి**మెడిసిన్ చదవడం ఇష్టం లేక టాప్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అనురాగ్ అనిల్ బోకర్ అనే విద్యార్థి నీట్ ఎగ్జామ్‌లో 99.9 శాతం మార్కులు వచ్చాయి. నీట్ లో ఒబిసి కేటగీరిలో 1475 ర్యాంకు సాధించాడు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం గోరఖ్‌పూర్ ప్రాంతంలో ఓ ఎంబిబిఎస్ కాలేజీలో అడ్మిషన్ పొందేటందుకు వెళ్లాల్సి ఉండగా అతడు ఇంట్లోనే ఉరేసుకున్నాడు. తాను వైద్య వైద్య అభ్యసించడం ఇష్టం లేకనే ఆత్మహత్య చేసుకున్నానని సూసైడ్ లేఖలో పేర్కొన్నాడు.

# కొరియాలో భారత్‌కు నిరాశ




సువాన్: కొరియా మాస్టర్స్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో తొలిరోజు భారత్‌కు నిరాశ ఎదురైంది. బుధవారం బరిలోకి దిగిన భారత షట్లర్లలో ఒక్కరు కూడా ముందంజ వేయలేకపోయారు. పురుషుల సింగిల్స్ ఆరంభ రౌండ్లో చికో ఆరా ద్వి వార్డోయా (ఇండోనేసియా)తో పోరులో 8-16తో వెనుకంజలో ఉన్న దశలో హెచ్‌ఎస్ ప్రణయ్ గాయం కారణంగా అర్ధంతరంగా వెనుదిరిగాడు. మిగతా షట్లర్లలో ఆయుష్ షెట్టి 18-21, 18-21తో సు లి యాంగ్ (త్రైపీ) చేతిలో, కిరణ్ జార్జ్ 14-21, 22-20, 14-21తో లో కీన్ యే (సింగపూర్) చేతిలో, అనుపమ ఉపాధ్యాయ 16-21, 15-21తో పుత్రి వర్దాని (ఇండోనేసియా) చేతిలో, మిక్స్‌డ్ డబుల్స్‌లో మోహిత్ జగ్లాన్/లక్షిత జగ్లాన్ జోడీ 7-21, 14-21తో జపాన్ ద్వయం యుషిమోగామి/సయాక హొబార చేతిలో ఓటమి పాలయ్యారు

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# పవన్ అభిమానుల సందడే సందడి

## ఐమాక్స్ వద్ద భారీ కటౌట్‌తో హంగామా




హైదరాబాద్ ప్రసాద్ ఐమాక్స్ వద్ద పవన్ కల్యాణ్ అభిమానులు సందడి చేశారు. పవన్ నటించిన ఓజీ గురువారం విడుదల కానున్న సందర్భంగా అభిమానులు ఐమాక్స్ వద్ద భారీ కటౌట్‌ను ఏర్పాటు- చేసి బాణాసంచా వెలుగుల్లో దాన్ని ఆవిష్కరించారు. అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ప్రసాద్ ఐమాక్స్ వద్ద పండుగ వాతావరణం నెలకొంది. మరోవైపు బుధవారం రాత్రి 10 గంటల నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఓజీ ప్రీమియర్ షోలు ప్రదర్శించనున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ యాక్షన్ మూవీ ఓజి సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. ప్రీమియర్ షోస్ టికెట్స్ కు ఎక్కడాలేని డిమాండ్ ఉంది. మరి ముఖ్యంగా నైజాంలో ఒక్కో టికెట్ రూ. 1200 నుండి రూ. 2000 వరకు పలుకుతోందట. పవర్ స్టార్ కొడుకు అకిరా నందన్ క్షవ సినిమాను ఎక్కడ చూడబోతు న్నాడు అనే క్యూరియాసిటీ- అందరిలోనూ నెలకొంది. అకిరా హైదరాబాద్ బాలానగర్ లో ఉన్న మైత్రి విమల్ థియేటర్ లో చూడబోతున్నాడు. అకిరాతో పాటు- దర్శక దిగ్గజం రాజమౌళి, కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కూడా ఈ ప్రీమియర్ కు రాబోతున్నాట్టు- తెలుస్తోంది. అకిరా వస్తుండడంతో ఈ ప్రీమియర్ ను భారీ స్థాయిలో సెలెబ్రేట్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు పవర్ స్టార్ అభిమానులు. మరోవైపు అనకాపల్లి నుండి అమెరికా వరకు ఓజి సెలెబ్రేషన్స్ ను కనివిని ఎరుగని రీతిలో చేస్తున్నారు ఫ్యాన్స్. వింటేజ్ పవన్ కళ్యాణ్ ను మరోసారి సిల్వర్ స్క్రీన్ పై చూడబోతున్నామని ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టుకున్నారు.

# సాయిపల్లవికి కలైమామణి పురస్కారం







తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కలైమామణి పురస్కారాలను బుధవారం ప్రకటించింది. సాయి పల్లవి, ఏస్‌జే సూర్యలతో పాటు- మరో 90 మందికి ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది. కళారంగంలో ప్రతిభ కనబరుస్తోన్న వారికి ప్రతి ఏడాది ఈ పురస్కారాలను అందిస్తారు. 2021, 2022, 2023 సంవత్సరాలకు గాను ఏడాదికి 30 మందికి చొప్పున బుధవారం 90 మంది కళాకారులకు ప్రభుత్వం కలైమామణి అవార్డులు
ప్రకటించింది. 2021 సంవత్సరానికి గాను నటి సాయిపల్లవి, నటుడు, దర్శకుడు ఎస్.జె.సూర్య సహా ఐదుగురు అవార్డును సొంతం చేసుకున్నారు. 2023కు సంగీత దర్శకుడు అనిరుధ్‌తో పాటు- మరో ఆరుగురు కలైమామణి పురస్కారాన్ని అందుకోనున్నారు. జాతీయ పురస్కారాల విభాగంలో ప్రముఖ నేపథ్య గాయకుడు కె.జె.ఏసుదాస్‌కు ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పురస్కారాన్ని ప్రకటించారు. అక్టోబరులో ఈ పురస్కారాల ప్రదానోత్సవం జరగనుంది.





# తేజ సజ్జాపై అల్లు అర్జున్ ప్రశంసలు

యువ హీరో తేజ సజ్జా నటించిన 'మిరాయ్' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించడమే కాకుండా, ఇప్పుడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నుంచి ప్రశంసలు అందుకుంటోంది. ఈ సినిమాపై, చిత్ర బృందంపై బన్నీ ట్విట్టర్ వేదికగా అభినందనల వర్షం కురిపించారు. ఈ విజయం 'మిరాయ్' టీమ్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపింది."మిరాయ్ టీంకు అభినందనలు! సినిమా అద్భుతంగా ఉంది. తేజ సజ్జా, నీ కష్టానికి, డెడికేషన్‌కి హ్యాట్సాఫ్. ఇలాంటి సినిమాలు చేయడం చిన్న విషయం కాదు" అని అల్లు అర్జున్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. దర్శకుడు కార్తిక్ ఘట్టమనేనిని 'న్యూ ఏజ్ కమర్షియల్ డైరెక్టర్'గా అభివర్ణించారు. చిత్రంలోని కీలక పాత్రల్లో నటించిన మంచు మనోజ్, రితికా నాయక్, శ్రియా శరన్, జగపతిబాబులను కూడా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సినిమా సాంకేతిక విభాగాల పనితీరును కూడా బన్నీ మెచ్చుకున్నారు. సీజీ వర్క్, ఆర్ట్ డైరెక్షన్, గౌర హరి సంగీతం సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయని తెలిపారు. నిర్మాత టి.జి. విశ్వ ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి శుభాకాంక్షలు తెలియజేశారు.సెప్టెంబర్ 12న విడుదలైన 'మిరాయ్' చిత్రం బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతోంది. సైన్స్ ఫిక్షన్ ఫాంటసీ కథాంశంతో వచ్చిన ఈ సినిమా ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ. 130 కోట్లకు పైగా వసూళ్లు సాధించి, రూ. 140 కోట్ల మార్కు దిశగా దూసుకెళ్తోంది. ఫ్యూచరిస్టిక్ కాన్సెప్ట్, హాలీవుడ్ స్థాయి విజువల్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమైన కార్తిక్ ఘట్టమనేని కథనాన్ని నడిపించిన తీరుపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు తేజ సజ్జా కెరీర్‌లోనే ఇది అతిపెద్ద హిట్‌గా నిలవనుంది. ఈ సినిమాతో తేజ నటుడిగా తనలోని విభిన్న కోణాలను ఆవిష్కరించారని అభిమానులు సోషల్ మీడియాలో కొనియాడుతున్నారు

# బాలీవుడ్ లో బిజీగా మారిన మిల్కీ బ్యూటీ



హీరోలకు ఉన్నట్టు హీరోయిన్లకు సినీ ఇండస్ట్రీలో కెరీర్ లాంగ్ రన్ ఉండదు. హీరోయిన్ల కెరీర్ ఇండస్ట్రీలో చాలా తక్కువ సంవత్సరాలే ఉంటుంది. హీరోల్లాగా వయసు మీద పడినా వారికి అవకాశాలు రావు. అందుకే వయసు, అవకాశాలు ఉన్నప్పుడే జాగ్రత్తపడి ఖాళీ లేకుండా సినిమాలు చేస్తూనే ఉంటారు. వయసు మీద పడేకొద్దీ హీరోయిన్ల అందంతో పాటూ అవకాశాలు కూడా తగ్గుతూ వస్తాయి. తమన్నా ఫోకస్ అంతా దానిపైనే! కానీ 35 ఏళ్ల వయసులో కూడా మిల్కీ బ్యూటీ తమన్నా వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. గతంలో ఎప్పుడూ లేనిది గ్లామర్ టచ్ ఉన్న క్యారెక్టర్లు చేయడానికి సిద్ధమై, వాటిపైనే ఇప్పుడు తన ఫోకస్ ను పెట్టారు తమన్నా. ఓ వైపు గ్లామర్ రోల్స్ చేస్తూనే మరోవైపు స్పెషల్ నెంబర్లు, ఐటెం సాంగ్స్ లో నటించడానికి కూడా ఎలాంటి లిమిట్స్ పెట్టుకోకుండా కెరీర్లో దూసుకెళు న్నారు. ఐటెం సాంగ్ కు ఫస్ట్ ఆప్షన్ గా మారిన తమన్నా తమన్నా చేసిన స్పెషల్ సాంగ్స్ అన్నీ చార్ట్‌బస్టర్లుగా మారిన నేపథ్యంలో ఏ భారీ సినిమాలో ఐటెం సాంగ్ చేయాలన్నా అందరికీ ముందు ఆప్షన్ గా తమన్నానే కనిపిస్తున్నారు. తమన్నా తోటి హీరోయిన్లు ఆఫర్లు అందుకోవడానికి ఇబ్బంది పడుతుంటే, అమ్మడు మాత్రం బాలీవుడ్ లో సినిమాలు, సాంగ్స్, వెబ్‌సిరీస్‌లు చేస్తూ బిజీగా ఉన్నారు. రెమ్యూనరేషన్ డిమాండ్ చేసినా.. రైడ్2లో నషా, ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ లోని గఫూర్ సాంగ్స్ ఇన్‌స్టంట్ చార్ట్‌బస్టర్లుగా నిలవడంతో తమన్నా బాగా ఫేమస్ అయ్యారు. గతంలో ఎప్పుడూ లేనంత హాట్ గా తమన్నా కనిపించడంతో ఆమె వీడియోలన్నీ నెట్టింట బాగా వైరల్ అయ్యాయి. పైగా తమన్నా మంచి డ్యాన్సర్ తో పాటూ అందగత్తె కూడా. ఫిట్‌నెస్ విషయంలో ఆమె ఎంతో కేర్ తీసుకోవడం వల్ల స్క్రీన్ పై కూడా తమన్నా చాలా హాట్ గా కనిపిస్తుంటారు. దానికి తోడు ఎక్స్‌పోజింగ్ విషయంలోనూ ఎలాంటి పరిమితులు లేవు. ఇన్ని క్వాలిటీస్ ఉండబట్టే తమన్నా రెమ్యూనరేషన్ విషయంలో భారీగా డిమాండ్ చేసినా అమ్మడు అడిగినంత ఇవ్వడానికి నిర్మాతలు కూడా రెడీ అవుతున్నారు. ప్రస్తుతం బాలీవుడ్ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న తమన్నా కొత్తగా ఏ తెలుగు సినిమాకీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది లేదు.



# నాగ్ వందో సినిమాపై సర్వత్రా చర్చ

## తమిళ డైరెక్టర్ రా కార్తీక్ దర్శకత్వంలో అంటూ చక్కర్లు

ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగ్ ఇటీ-వలే కూలీ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన విషయం తెలిసిందే. ఇక నాగార్జున కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై కొత్త అప్‌డేట్ ఎప్పుడెప్పుడొస్తుందా..? అని మూవీ లవర్స్‌తోపాటు- అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి కోసం నాగ్ వందో సినిమాకు సంబంధించిన క్రేజీ వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు కార్తీక్ డైరెక్ట్ చేయబోతున్నాడట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఫిక్స్ అయినట్టు- సమాచారం. రాబోయే రోజుల్లో నాగ్ 100 సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలపై స్పష్టత రానుంది. యూనిక్ స్టోరీ -టె-ల్లింగ్, థ్రిల్లింగ్ కథనాలతో తనదైన మార్క్ చూపించే రా కార్తీక్ నాగార్జున కెరీర్ మైల్‌స్టోన్ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇంతకీ రా కార్తీక్ నాగ్ కోసం ఎలాంటి కథను సిద్ధం చేశాడు. కూలీలో తొలిసారి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించిన నాగార్జున మరి రా కార్తీక్‌తో ఎలాంటి కథ చేయబోతున్నాడన్నది అందరిలో ఉత్కంఠ నెలకొంది.

# మిరాయ్ థియేటర్స్‌లో ఓజి సందడి




పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన చిత్రం 'ఓజీ' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. పవన్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తోన్న ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రం కోసం 'మిరాయ్' నిర్మాత విశ్వప్రసాద్ ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 12న తేజ సజ్జా నటించిన 'మిరాయ్' ప్రపంచవ్యాప్తంగా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికీ ఈ చిత్రం ప్రదర్శితమవుతోన్న థియేటర్స్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత విశ్వప్రసాద్ పవన్‌కల్యాణ్ కోసం గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 25న 'మిరాయ్' థియేటర్స్ కొన్నింటిలో 'ఓజీ'ని ప్రదర్శించేందుకు అనుమతి ఇచ్చారు. మళ్లీ సెప్టెంబర్ 26 నుంచి యధాతథంగా ఆ థియేటర్స్‌లో 'మిరాయ్'ను ప్రదర్శించనున్నారు. దీంతో విశ్వప్రసాద్ నిర్ణయంపై పవన్ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. నార్త్ అమెరికాలో ఓజీ సినిమా డిజిటల్ ప్రింట్‌లు ఇంకా అందలేదని, కొన్ని కారణాల వల్ల కెనడాలో ఓజీ సినిమాను ప్రదర్శించడం లేదని ఇటీవల నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. ఇప్పుడు వీటికి లైన్ క్లియరైంది. ప్రింట్‌లు అందినట్లు- డిస్ట్రిబ్యూటర్లు ఎక్స్ వేదికగా తెలిపారు.